# ప్రజాశక్తి

మంగళవారం 14 అక్టోబర్ 2025 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

విజయవాడ విద్యాధరపురంలో జరిగిన ధర్నాలో మాజీ మంత్రి వెలంపల్లి తదితరులు

# కల్తీ మద్యంపై వైసిపి నిరసనలు

రాష్ట్రంలో కల్తీ మద్యం దందాను నిర్మూలించి, అక్రమంగా నడుపుతున్న బెల్ట్ షాపులను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ వైసిపి ఆధ్వర్యంలో సోమవారం ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట, మైలవరం, నందిగామ, తిరువూరు, విజయవాడ పశ్చిమ, సెంట్రల్, తూర్పు నియోజకవర్గాల పరిధిలోని ఎక్సైజ్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. కంచికచర్లలో ర్యాలీగా వస్తున్న వైసిపి నాయకులు, కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్‌రావును బలవంతంగా పోలీస్ వాహనంలోకి ఎక్కించారు. ఈక్రమంలో పోలీసులు, వైసిపి శ్రేణులకు మధ్య తోపులాటలు, వాగ్వివాదం జరిగి ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. అలాగే కృష్ణాజిల్లా మచిలీపట్నం, మొవ్వ, అవనిగడ్డ, పెడన తదితర ప్రాంతాల్లో నిరసన కార్యక్రమాలు చేట్టారు.

(వార్తలు లోపలి పేజీల్లో)

మచిలీపట్నంలో జరిగిన ధర్నాలో మాజీ మంత్రి పేర్ని నాని తదితరులు

# కార్మిక, కర్షక, రైతు వ్యతిరేక విధానాలపై ఐక్య ఉద్యమాలు

మహాసభలో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎ.వి.నాగేశ్వరరావు

- సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎ.వి.నాగేశ్వరరావు
- ముగిసిన ఎన్‌టిఆర్ జిల్లా 12వ మహాసభ
- నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ఎ.వెంకటేశ్వరరావు, ఎన్.సిహెచ్.శ్రీనివాస్ ఎన్నిక

**ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న కార్మిక, రైతు, కౌలు రైతు, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను ఐక్యంగా తిప్పి కొట్టాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎ.వి.నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లి విటిపిఎస్ బి కాలనీ ఆడిటోరియం (కామ్రేడ్ మన్నెం డేవిడ్ నగర్)లో జరుగుతున్న సిఐటియు ఎన్‌టిఆర్‌జిల్లా 12వ మహాసభ సోమవారం ముగిసింది. ఈ మహాసభలో ఎ.వి.నాగేశ్వరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాల నిరసిస్తూ నవంబర్ 26న రైతులు, కార్మికులు వ్యవసాయ కార్మికులు, కౌలు రైతులు దేశవ్యాప్తంగా బైక్ ర్యాలీలు, ధర్నాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జనవరి 19న కలెక్టరేట్ల వద్ద పెద్దఎత్తున ధర్నాలు చేపట్టనున్నట్లు తెలిపారు. పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసమే రాష్ట్రంలో 13 గంటల పని విధానాన్ని తీసుకొస్తూ రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుందన్నారు. దేశంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వేగంగా అమలు చేస్తోందన్నారు. వెంటనే 8 గంటల పని విధానాన్ని పునరుద్ధరించాలని, లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సంస్కరణల్లో భాగంగా రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్న స్మార్ట్ మేటర్లను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. అదానీకి విద్యుత్ రంగాన్ని అప్పజెప్పడం కోసమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. పిహెచ్‌సి వైద్యులు, విద్యుత్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికులకు ఎంటిఎస్ విధానం అమలు చేయాలి, అంగన్వాడీల వేతనాలు పెంచాల, అందరికీ సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు డివి కృష్ణ మాట్లాడుతూ కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలపై మిగతా కార్మిక సంఘాలను కూడగట్టుకుని పెద్దఎత్తున పోరాడటానికి సిఐటియు సిద్ధంగా ఉందన్నారు. ఇబ్రహీంపట్నం ప్రాంతంలో ఎన్‌టిటిపిఎస్ బూడిద కాలుష్య నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నదీ పరివాహక ప్రాంతంలో ఉన్నా కొండపల్లి ప్రాంత ప్రజలు తాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు పడినా ఎవరూ స్పందించలేదన్నారు. సిఐటియు మాత్రమే తాగునీటి సమైస్యపై స్పందించిందని గుర్తుచేశారు. మున్సిపాలిటీలో తాగునీరు అందించేందుకు యుద్ధ ప్రాతిపదిక చర్యలు తీసుకోవాలని, ఎన్‌టిటిపిఎస్ యాజమాన్యం కూడా సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద స్పందించాలని కోరారు. స్థానిక ఎంఎల్ఎ బాధ్యతగా స్పందించాలని విజ్ఞప్తి చేశారు. మహాసభలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి పివి ఆంజనేయులు, జెవివి జిల్లా అధ్యక్షులు వెనిగళ్ల మురళీమోహన్, జిల్లా ఉపాధ్యక్షులు పెట్ట కామేశ్వరరావు, సిఐటియు నాయకులు విజయ్, ఇర్లా కొండలరావు, షాబీ, పాపయ్య, బాబీ, బేబీ సరోజినీ, రామసీత తదితరులు పాల్గొన్నారు.

ఎ.వెంకటేశ్వరరావు, ఎన్.సిహెచ్.శ్రీనివాస్

**నూతన కార్యవర్గం ఎన్నిక**

మహాసభలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మొత్తం 89 మంది కౌన్సిల్ సభ్యులు కాగా, 48 మంది జిల్లా కమిటీ సభ్యులుగా, 19 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ఎ.వెంకటేశ్వరరావు, ఎన్.సిహెచ్.శ్రీనివాస్ ఎన్నికయ్యారు. కోశాధికారిగా ఎం.శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా డివి కృష్ణ, డి.కాశీనాథ్, పిల్లి నరసింహారావు, ఎన్.సిహెచ్.సుప్రజ, ఎం.సీతారాములు, కె.గోపాల్, సిహెచ్.సుధాకర్, కార్యదర్శులుగా ఎ.కమల, ఎం.మహేష్, ఇవి నారాయణ, బి.వెంకటేశ్వరరావు, టి.గజలక్ష్మి, పి.అప్పారావు, మరో ముగ్గురు కో ఆప్షన్ సభ్యులుగా ఎన్నికయ్యారు.

# నిండుకున్న విఎంసి ఖజానా

- కాంట్రాక్టర్ల మధ్య చిచ్చు రేపిన రూ.35 కోట్ల బ్యాంక్ రుణం

**ప్రజాశక్తి - విజయవాడ :** విఎంసి కాంట్రాక్టర్లలో లోను చిచ్చు రేపింది. ఆయా బ్యాంక్‌ల ద్వారా మంజూరైన రూ.30 కోట్ల రుణం డబ్బుల వ్యవహారం కాంట్రాక్టర్ల నడుమ గొడవులకు దారి తీసింది. నగరంలోని విజయవాడ నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో ఇద్దరు కాంట్రాక్టర్ల మధ్య సోమవారం మాటల యుద్ధం చోటుచేసు కున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో పలువురు కాంట్రాక్టర్లు రెండు గ్రూపులుగా విడిపోయినట్లు సమాచారం. ఆయాశాఖల అధికారులు, ఉద్యోగులు చోద్యం చేస్తూ ఉండిపోయినట్లు తెలిసింది. ఈనేపథ్యంలో రుణం వ్యవహారంలో తాడోపేడో తేల్చుకునేందుకు పలువురు చిన్న కాంట్రాక్టర్లు మంగళవారం నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్రను కలవాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది. విఎంసి పరిధిలో కాంట్రాక్టర్లు చేసిన పనులకు సంబంధించి తక్షణం చెల్లించాల్సిన సుమారు రూ.60 కోట్ల బిల్లుల చెల్లింపులకు విఎంసి ఖజానా నిండుకోవడంతో బ్యాంక్ ద్వారా వచ్చే రుణమే శరణ్యమైంది. ఇటువంటి పరిస్థితుల్లో 6.55 శాతం బ్యాంక్ వడ్డీ చొప్పున బ్యాంక్ రుణం రూ.30 కోట్లు మంజూరైనట్లు తెలిసింది. రుణం మంజూరు చేసిన తేదీ నుంచి ఆరునెలల కాలానికి అయ్యే వడ్డీ మొత్తాన్ని ముందస్తుగానే మినహాయించుకొని మిగిలిన మొత్తాన్ని కాంట్రాక్టర్ల ఖాతాలకు బ్యాంక్‌లు జమ చేస్తాయి. అయితే ఈ రూ.30 కోట్ల రుణానికి విఎంసి షూరిటీగా ఉంది. అయితే వచ్చిన చిక్కుల్లా మంజూరైన రుణ మంజూరుకు ముందు, ఆ తర్వాత ఒప్పందాల్లో తేడాలు ఉండడంతో కాంట్రాక్టర్ల మధ్య చిచ్చురేపినట్లు తెలిసింది. రెండు గ్రూపులుగా విడిపోయిన కాంట్రాక్టర్లు పరస్పరం పెద్దపెద్దగా అరుపులు, కేకలు వేయడంతో అధికారులు, పలువురు ఉద్యోగులు విస్తుపోయినట్లు తెలిసింది.

# షాపింగ్ ఫెస్టివల్స్ ప్రారంభం

- బందరు బొనాంజా, గ్రేట్ అమరావతి
- జిఎస్‌టి సంస్కరణలపై విస్తృత అవగాహన

**ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా), విజయవాడ సిటీ :** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జిఎస్‌సి సంస్కరణలపై విస్తృత అవగాహన కలించేందుకు సోమవారం షాపింగ్ ఫెస్టివల్స్‌ను ప్రారంభించారు. మచిలీపట్నంలో మంత్రి కొల్లు రవీంద్ర...బందరు జొనాంజా షాపింగ్ ఫెస్టివల్‌ను ప్రారంభించగా, విజయవాడలో ఎంపి కేశినేని శివనాథ్....గ్రేట్ అమరావతి షాపింగ్ ఫెస్టివల్‌కు ప్రారంభోత్సవం చేశారు. సూపర్ జిఎస్టీ సూపర్ సేవింగ్స్ ప్రచారంలో భాగంగా మచిలీపట్నంలోని జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్లో వాణిజ్య పన్నుల శాఖ ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన బందరు బొనాంజా షాపింగ్ ఫెస్టివల్‌ను మంత్రి కొల్లు రవీంద్ర, ఏపీఎస్‌ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ తదితరులతో కలిసి ప్రారంభించారు. అనంతరం మంత్రి... స్టాళ్లను పరిశీలించి ధరల వివరాలు తెలుసుకున్నారు. జీఎస్టీ ప్రచార కమిటీ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్, వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ కల్పన, అడిషనల్ కమిషనర్ బాబురావు, జడ్పీ సీఈవో కన్నమనాయుడు, డిప్యూటీ సీఈవో డాక్టర్ ఆనంద్ కుమార్, మెప్మా పీడీ సాయిబాబు, మచిలీపట్నం మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్ పాల్గొన్నారు. అలాగే విజయవాడ పున్నమిఘాట్ వద్ద ఎంపీ కేశినేని శివనాథ్.. జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎం, జీఎస్‌టీ జాయింట్ కమిషనర్ ఎస్.ప్రశాంత్ కుమార్ తదితరులతో కలిసి గ్రేట్ అమరావతి షాపింగ్ ఫెస్టివల్‌ను ప్రారంభించారు. డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, విఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ డి.చంద్రశేఖర్, జిల్లా పరిశ్రమల అధికారి పి.మధు, డీఈవో యూవీ సుబ్బారావు, ఎల్‌డీఎం కె.ప్రియాంక పాల్గొన్నారు.

విజయవాడలో గ్రేట్ అమరావతిని ప్రారంభిస్తున్న ఎంపి కేశినేని శివనాథ్

మచిలీపట్నంలో ఫెస్టివల్‌ను ప్రారంభిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

## దుర్గమ్మను దర్శించుకున్న ఐఅండ్ పిఆర్ డైరెక్టర్ విశ్వనాథన్

**ప్రజాశక్తి -విజయవాడ సిటీ :** రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ సంచాలకులు కె.ఎస్.విశ్వనాథన్ సోమవారం విజయవాడ శ్రీ కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. ఆయనకు వేద పండితులు పూర్ణకుంభంతో, ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. వేద మంత్రోచ్ఛారణలతో అంతరాలయానికి తోడ్కొని వెళ్లారు. ఆలయ ప్రధాన అర్చకులు అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆశీర్వచన మండపంలో పూజారులు ఆశీర్వచనం అందించి దుర్గమ్మ తీర్థప్రసాదాలు, చిత్రపటాన్ని విశ్వనాథన్‌కు అందించారు.

విశ్వనాథన్‌కు దుర్గమ్మ చిత్రపటం అందిస్తున్న అర్చకులు

## గన్నవరంలో కనక మహాలక్ష్మి సహకార బ్యాంక్ శాఖ ప్రారంభం

**ప్రజాశక్తి - గన్నవరం (ఉంగుటూరు) :** విశాఖలోని అక్కయ్యపాలెం కేంద్రంగా ఏర్పడిన ది కనకమహాలక్ష్మి కోఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్ తమ 36వ శాఖను కష్ణా జిల్లా గన్నవరంలో ప్రారంభించింది. ఆప్కాబ్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు, విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహనరావు ముఖ్య అతిథులుగా పాల్గొని బ్యాంకు నూతన శాఖను ప్రారంభించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ రాజధాని ప్రాంతం ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా కనకమహాలక్ష్మి కోఆపరేటివ్ బ్యాంకు సహకారాలు అందించాలని కోరారు. ప్రముఖ వ్యాపార వేత్త బొప్పుడి లీలా చక్రదర్ క్యాష్ కౌంటర్‌ను ప్రారంభించారు. బ్యాంకు చైర్మన్ కొమ్మారెడ్డి రాంబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటికి 11 జిల్లాలో 36 శాఖలుగా విస్తరించి రూ.1,075 కోట్ల డిపాజిట్లతో, రూ.705 కోట్లు రుణాలు మంజూరుతో రూ.1780 కోట్లు వ్యాపారాన్ని తమ బ్యాంక్ సాగిస్తోందన్నారు. ఏటీఎం సదుపాయం, మొబైల్ బ్యాంకింగు, యూపీఐ వంటి సదుపాయాలను కూడా తాము కల్పిస్తున్నామన్నారు. వద్ధులకు డిపాజిట్లపై అత్యధికగా వడ్డీ రేట్లను కూడా ఇస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో మరో రెండు శాఖలు విశాఖలో షీలా నగర్, ఒన్‌టౌన్ బ్రాంచిలను ప్రారంభించనున్నట్టు చైర్మన్ పేర్కొన్నారు. బ్యాంకు సిఇఒ కె.శ్యామి కిషోర్, గన్నవరం మేనేజరు రత్తయ్య పాల్గొన్నారు.

గన్నవరం శాఖను ప్రారంభిస్తున్న గద్దె రామమోహనరావు

### పేరుమార్పు / సవరణ

నేను సుజాత దేవరకొండ W/o పొత్తపంగు రంజిత్‌కుమార్, నివాసం : డోర్ నెం. 22-85, కాకాని నగర్, నందిగామ, ఎన్‌టిఆర్ జిల్లా.

ప్రస్తుతం నా కుమారుడి ఆధార్‌లో **పొత్తపంగు పృధ్వీబాబు** అని నమోదు కాబడినది. ఇప్పుడు పేరు న్యూమరాలజీ ప్రకారం మార్పు చేయగా **శౌర్య రొలెక్స్ పొత్తపంగు S/o పొత్తపంగు రంజిత్ కుమార్ (Shaurya Rolex Pottapangu S/o Pottapangu Ranjith Kumar)**గా మార్పు చేయుట జరుగుతుంది. నేటినుండి నా కుమారుడి పేరు **శౌర్య రొలెక్స్ పొత్తపంగు** గా పిలవబడును. (ఆధార్‌లో మార్పు కొరకు)

### ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది

ఎన్టీఆర్ జిల్లా, వీరులపాడు మండలం, చెన్నారావుపాలెం గ్రామ కాపురస్తులు బాణావత్ బలరామ్, తండ్రి తులిశా(లేటు) చెందిన ఒరిజినల్ డాక్యుమెంటు పోయినవి. డాక్యుమెంటు నెంబర్ 5585/2015. చెన్నారావు పాలెం గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వేనెం. 132/1/7 రూ లో య. 0.50 సెంట్లు మెట్ట భూమి కలదు. 2025, సెప్టెంబర్ 30వ తేదీన జిరాక్స్ నిమిత్తం ఇంటి నుండి చెన్నారావు పాలెం గ్రామం బైక్ పై వెళుతుండగా మార్గమధ్యలో ఒరిజినల్ డాక్యుమెంట్స్ జారిపోయినవి. సదరు ఒరిజినల్ డాక్యుమెంట్ దొరికిన వారు సెల్ నెం. 92935 56999కు ఫోన్ చేసి అందజేయగలరు. తగిన పారితోషికం ఇవ్వబడును.

### పాస్‌పోర్టు పోయినది

పరగటి నిర్మలకుమారి, W/o వెంకటరత్నం, డోర్ నెం. 43-115-19, షాదీఖానా ఫంక్షన్‌హాల్ ఎదురు, న్యూ అజిత్ సింగ్ నగర్, విజయవాడ అర్బన్-520015. కృష్ణాజిల్లా అను నా యొక్క పాస్‌పోర్టు పోయినది. ఫైల్‌నెం. HYDA02399297 తేది : 11-04-1997న జారీ చేయబడి, 10-04-2007తో ముగిసిన నా పాస్‌పోర్టు నెం. A3096429. ఈ నెంబర్ గల పాస్‌పోర్టు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది నెంబర్‌కు ఫోన్ చేసి తెలుపగలరు.

ఇట్లు
**పరగటి నిర్మల కుమారి,**
**ఫోన్ : 94404 84757**

### CHANGE OF NAME

I,MOHAMMED RAHMATUNNISA W/O MOHAMMED RAFI, R/o. door No.17-21/1, Pedda Masjid street, opp. Khan Hospital, Sanath Nagar, Kanuru, Vijayawada, krishna District,-520007, Andhra Pradesh. Have Changed My Name from SHAIK RAHAMATUNNISA (Old Name) to MOHAMMED RAHMATUNNISA (New Name) for all purposes.

### షేర్ సర్టిఫికెట్లు పోయినవి

అవనిగడ్డ మండలం, రామచంద్రాపురంలోని దివిసీమ పాలిటెక్నిక్ కళాశాలకు చెందిన పైడి ప్రకాష్ తీగల తండ్రి: మధుసూదన రావుకు చెందిన టైటాన్ మెడికేర్స్ లిమిటెడ్ కంపెనీ రిజిష్టర్ నెం. P-00018 లో సర్టిఫికెట్ నెం. 2754 నుండి 2762 వరకు రూ.10 విలువ గల 10 సర్టిఫికెట్లు పడిపోయినవి. ఇటీవల అవనిగడ్డలో జిరాక్స్ సెంటర్‌కు వెళుతుండగా మార్గమధ్యలో పడిపోయినవి. ఇవి ఎవరికైనా దొరికిన యెడల దగ్గర్లోని పోలీస్‌స్టేషన్‌లో అప్పగించగలరు. లేదా నా సెల్ నెం. 98854 27668 నెంబర్‌కు ఫోన్ చేసి తెలుపగలరు.

ఇట్లు
**పైడి ప్రకాష్ తీగల, తండ్రి మధుసూదనరావు,**
**పాలిటెక్నిక్ కళాశాల, రామచంద్రాపురం,**
**అవనిగడ్డ మండలం, కృష్ణాజిల్లా.**
**సెల్ : 98854 27668**

### దస్తావేజులు పోయినవి

కృష్ణాజిల్లా, కంకిపాడు మండలం, తెన్నేరు గ్రామ కాపురస్తులు కొడాలి అబ్రహం గారి భార్య అమ్మాజీ అను నాయొక్క మరియు మా సోదరి చీలి బాలకోటమ్మ వైఫ్ ఆఫ్ చీలి రాజశేఖర్ అను మా చెల్లి యొక్క పొలము దస్తావేజులు 7-9-2025వ తేదీన కవర్‌లో పెట్టుకొని మా ఇంటి వద్ద నుండి కంకిపాడు మీసేవ కేంద్రానికి ఆటోలో ప్రయాణించు చుండగా మార్గమధ్యంలో ఒరిజినల్ దస్తావేజుల కవరు జారిపోయినది ఎంత వెతికినను మార్గమధ్యంలో ఎక్కడా కనిపించి ఉండలేదు. రిజిస్టర్ కాబడిన మొదటి దస్తావేజు నెంబర్ 2103/2014 రెండవ దస్తావేజు నెంబర్ 2104/2014 అయి ఉన్నవి. ఎవరికైనను దొరికిన యెడల దిగువ ఫోన్ నంబర్లకు సమాచారం ఇవ్వగలరు.

**కొడాలి అమ్మాజీ**
**చీలి బాలకోటమ్మ**
**సెల్ : 8977304143, 9948051068**

### మహారాజశ్రీ విజయవాడ VII అడిషనల్ డిస్ట్రిక్ట్‌జడ్జి కోర్టు వారి దివ్యసముఖమునకు
**I.P. No. 37/2023**

Between :
Akshaya Enterprises, Represented by its Managing Partner, Yerraguntla Venkateswara Rao .... Petitioner
AND
Bavishya Edible Oil Refinery & Others .... Respondents

**Resp-8 :** Sri Sairam Food Products & Raw Rice Industries, Suryapeta, Represented by its Proprietor, Survey No. 446/2, Madugulapally Village & Mandal, Nalgonda District, Telangana State.
**Resp-12 :** Alluri Satyanarayana, Remalle Village, Bapulapadu Mandal, Krishna District.
**Resp-13 :** Ch.Ramyasri, Remalle Village, Bapulapadu Mandal, Krishna District.
**Resp 24 :** Potiurn Finance, Growth Source Financial Technology Private Limited, Regd. Office & Corporate Office : Nirlon Knowledge Park (NKP) D6, 2nd Floor, Pahadilace of Western Express Highway, Industrial Estate, Gurgav East, Mumbai-400063, Maharastra. (Gandhi Bomma Road, Varalakshmi Enclave, near Sai Baba Temple, Bhavanipuram, Vijayawada.)
**Resp-25 :** Bajaj Finance, 32/9/17, Madhu Mahalakshmi Chambers, Mogalrajpuram Road, Near Jammichettu, Shantinagar, Labbipeta, Vijayawada- 520010.

పై దావాలో రెస్పాండెంట్స్ నెంబర్లు 8, 12, 13, 24, 25లు తమ కోర్టునకు హాజరు నిమిత్తం ది. 19-11-2025వ తేదీకి వాయిదా వేసినారు. కావున వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరుగానీ, మీ లాయరుగారి ద్వారా గానీ పై కోర్టువారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలను తెలుపుకొన వలయును. లేనియెడల తమ పరోక్షమందు విచారించి తీర్మానించెదరు.

ఇట్లు
**శ్రీమతి వి.హేమలత,**
విజయవాడ. **పిటీషనర్ తరపు న్యాయవాది,**
ది.13-10-2025 **విజయవాడ.**

### IN THE COURT OF THE ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) AT GUDIVADA
**I.A. No.203/2024 IN O.S. No. 238/2024**

Between:
Narra Srinivasa Rao, S/o. Late Babu Rao, Hindu, aged about 54years, Properties, resident of Gudivada, Krishna District .... Petitioner
AND
1. Narra Venkata Satyanarayana and two others .... Respondents

పై నెంబరు పిటిషన్‌లోని 1 మరియు 3వ రెస్పాండెంట్స్ అయిన 1. Narra Venkata Satya narayana, S/o. Late Babu Rao, Hindu, aged 62 years, resident of D.No. 1-105-8, MIG 15, Sector 8, MVP Colony, Near TTD Kalyana Mandapam, Visakhapatnam - 530017, Visakhapatnam District. 3. Gadde Pujitha, D/o. Srinivasa Rao, Hindu, aged 30 years, resident of D.No. 7/140, 1st Floor, Main Road, Gudlavalleru - 521 356, వారికి శ్రీ కోర్టు వారి ద్వారా పంపిన నోటీసులు సెర్వ్ కానందున సబ్‌స్టిట్యూట్ సర్వీస్ ద్వారా అమలు చేయుటకు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున పై నెంబరు పిటిషన్‌లోని 1, మరియు 3వ రెస్పాండెంట్స్ ది. 15-10-2025వ తేదీన ఉదయం 10-30 గంటలకు కోర్టువారి ఎదుట ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనియెడల పై నెంబరు పిటిషన్‌ను పరోక్షముగా తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది : 15-10-2025

ఇట్లు
**శ్రీ జి.యల్.యన్.వి. అప్పాజి, బి.కామ్,, బి.యల్.**
**వాది తరపు న్యాయవాది, గుడివాడ.**

### IN THE COURT OF THE ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) AT GUDIVADA
**O.S. No. 238/2024**

Between:
Narra Srinivasa Rao, S/o. Late Babu Rao, Hindu, aged about 54 years, Properties, resident of Gudivada, Krishna District ..... Plaintiff
AND
1. Narra Venkata Satyanarayana and two others ..... Defendants

పై నెంబరు దావాలోని 1 మరియు 3వ ప్రతివాదులైన 1. Narra Venkata Satya narayana, S/o. Late Babu Rao, Hindu, aged 62 years, resident of D.No. 1-105-8, MIG 15, Sector 8, MVP Colony, Near TTD Kalyana Mandapam, Visakhapatnam - 530017, Visakhapatnam District. 3. Gadde Pujitha, D/o. Srinivasa Rao, Hindu, aged 30 years, resident of D.No. 7/140, 1st Floor, Main Road, Gudlavalleru - 521 356, వారికి శ్రీకోర్టువారి ద్వారా పంపిన దావా సమన్లు సెర్వ్ కానందున సబ్‌స్టిట్యూట్ సర్వీస్ ద్వారా అమలు చేయుటకు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున పై నెంబరు దావాలోని 1 మరియు 3వ ప్రతివాదులు ది. 15-10-2025వ తేదీన ఉదయం10-30 గంటలకు కోర్టువారి ఎదుట ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేని యెడల పై నెంబరు దావా పరోక్షముగా తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది : 15-10-2025

ఇట్లు
**శ్రీ జి.యల్.యన్.వి. అప్పాజి, బి.కామ్,, బి.యల్.**
**వాది తరపు న్యాయవాది, గుడివాడ.**

### IN THE COURT OF IX ADDITIONAL DISTRICT JUDGE, MACHILIPATNAM
**I.A. NO. 285/2025 IN O.S. NO. 38/2024**

Between :
Koka Bhargavi @ Madireddi Bhargavi ..... Petitioner
AND
Katikala Hemantha Subba Rao & others .... Respondents

**To,**
**R3 :** మాదిరెడ్డి కనకదుర్గ, W/o. సూర్యనారాయణ (లేటు), వయస్సు R/o. D.No. 14/459-1, ఈడేపల్లి, మచిలీపట్నం, కృష్ణాజిల్లా.
**R4 :** మాదిరెడ్డి L.H.R.K.రాంప్రసాద్ S/o. సూర్యనారాయణ (లేటు), R/o. D.No. 14/459-1, ఈడేపల్లి, మచిలీపట్నం, కృష్ణాజిల్లా.
**R5 :** మాదిరెడ్డి శరత్‌కుమార్ S/o. సూర్యనారాయణ (లేటు), R/o. D.No. 14/459-1, ఈడేపల్లి, మచిలీపట్నం, కృష్ణాజిల్లా.

పై నెంబరు I,.A. 285/2025 IN O.S. 38/2024 లో రెస్పాండెంట్లు అయిన మీకు శ్రీ కోర్టువారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను తీసుకోనందున పేపరు ద్వారా నోటీసు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. వాయిదా ది. 24-10-2025 అయి వున్నది. సదరు తేదీన ఉదయం 10-30 గం.లకు స్వయంగా గానీ, న్యాయవాది గారి ద్వారా గానీ పై కోర్టువారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల మీకు పరోక్షమున విచారించి తీర్మానించ బడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
**ఓ.ఎస్.ఎ. శివకుమార్**
మచిలీపట్నం **పిటీషనర్ తరఫు అడ్వకేట్**
ది.11-10-2025 **సెల్ నెం. 9246246620**

### SUIT SUMMONS
**IN THE COURT OF IV ADDL CIVIL JUDGE (JUNIOR DIVISION): VIJAYAWADA**
**O.S 465 OF 2023**

BETWEEN
State Bank of India, Gurunanaknagar Branch, Vijayawada .... Plaintiff
AND
Veerla Durga daughter of Kutumbarao, D.No. 1-134, Krishnapuram, Pamidimukkala - 521 250 ... Defendant

Defendant take suit summons in suit filed against you by the plaintiff for realization of the loan debt amount of Rs. 54,794/- due under the loan account no. 40579238448 and the said suit stands posted to 04-11-2025 for your appearance. Appear before the Hon'ble Court on that day at 10.30 A.M., personally or through an advocate. Else next step follows.

// By Order //
**T.V.N.VASUDEVA RAO**
**Advocate for Plaintiff.**
**Gudivadavari Street,**
**Vijayawada -1.**

### SUIT SUMMONS
**IN THE COURT OF III ADDL CIVIL JUDGE (JUNIOR DIVISION) : VIJAYAWADA**
**I.A. 537 OF 2023 IN O.S 1212 OF 2023**

BETWEEN
State Bank of India, State Road Branch, Vijayawada .... PETITIONER
AND
P.Ramalakshmi wife of late Rama Murthy 62-4-1, Ganganamma temple road Patamata, Vijayawada-10 .... Respondent

Respondent take notice in above petition filed against you for the attachment of the death benefits of deceased Rama Murthy in the hands of Commissioner, Vijayawada Municipal Corporation (garnishee) and the said petition stands posted to 27-10-2025 for your appearance. Appear before the Hon'ble Court on that day at 10.30 A.M., personally or through an advocate. Else next step follows.

// By Order //
**T.V.N.VASUDEVA RAO**
**Advocate for Petitioner.**
**Gudivadavari Street,**
**Vijayawada -1.**

### SUIT SUMMONS
**IN THE COURT OF IV ADDL CIVIL JUDGE (JUNIOR DIVISION): VIJAYAWADA**
**O.S 1443 OF 2023**

BETWEEN
State Bank of India, Machavaram Branch, Vijayawada .... Plaintiff
AND
Bethapudi Naga Durga Rao, D.No. 30-11-1/7, Near Vijaya Talkies bus stop, Karmikapuram, Elururoad Vijayawada-2 ....... Defendant

Defendant take suit summons in suit filed against you by the plaintiff for realization of the loan debt amount of Rs. 3,27,651/- due under the loan account no. 38141565458 and the said suit stands posted to 17-10-2025 for your appearance. Appear before the Hon'ble Court on that day at 10.30 A.M., personally or through an advocate. Else next step follows.

// By Order //
**T.V.N.VASUDEVA RAO**
**Advocate for Petitioner.**
**Gudivadavari Street,**
**Vijayawada -1.**

### SUIT SUMMONS
**IN THE COURT OF III ADDL CIVIL JUDGE (JUNIOR DIVISION) : VIJAYAWADA**
**O.S 1212 OF 2023**

BETWEEN
State Bank of India, State Road Branch, Vijayawada .... Plaintiff
AND
P.Ramalakshmi wife of late Rama Murthy 62-4-1, Ganganamma temple road Patamata, Vijayawada-10 .... Defendant

Defendant take suit summons in suit filed against you by the plaintiff for realization of the loan debt amount of Rs. 7,59,993/- due under the loan account no. 37975277607 of deceased Rama Murthy, from his estate in your hands and the said suit stands posted to 27- 10-2025 for your appearance. Appear before the Hon'ble Court on that day at 10.30 A.M., personally or through an advocate. Else next step follows.

// By Order //
**T.V.N.VASUDEVA RAO**
**Advocate for Petitioner.**
**Gudivadavari Street,**
**Vijayawada -1.**

### SUIT SUMMONS
**IN THE COURT OF IV ADDL CIVIL JUDGE (JUNIOR DIVISION): VIJAYAWADA**
**O.S 1661 OF 2021**

BETWEEN
State Bank of India, RACPC-II, Vijayawada ..... Plaintiff
AND
Seemala Venkateswara rao son of Nagaraju, 1-7, Sundaraiah Nagar, Ajitsinghnagar, VIJAYAWADA-15 ... Defendant

Defendant take suit summons in suit filed against you by the plaintiff for realization of the loan debt amount of Rs. 1,44,889/- due under the loan account no. 39054226325 and the said suit stands posted to 04-11-2025 for your appearance. Appear before the Hon'ble Court on that day at 10.30 A.M., personally or through an advocate. Else next step follows.

// By Order //
**T.V.N.VASUDEVA RAO**
**Advocate for Petitioner.**
**Gudivadavari Street,**
**Vijayawada -1.**

# 'మీకోసం' అర్జీలు త్వరగా పరిష్కరించాలి : కలెక్టర్

**ప్రజాశక్తి -కలక్టరేట్ (కృష్ణా) :** ప్రజల నుండి అందే అర్జీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ సమావేశ హాలులో సంయుక్త కలెక్టర్ ఎం నవీన్, డిఆర్ఓ కె చంద్రశేఖర రావు,కేఆర్ఆర్సి ఎస్డిసి శ్రీదేవి, మచిలీపట్నం ఆర్డిఓ స్వాతి, హౌసింగ్ పీడీ పోతురాజు లతో కలిసి మీకోసం కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలక్టర్ మాట్లాడుతూ కొంతమంది జిల్లా అధికారులు ఇంక 16 అర్జీలను చూడలేదని, అర్జీల పరిష్కారంలో అలసత్వం చూపొద్దన్నారు. మొత్తం 109 అర్జీలు అందినట్లు కలక్టర్ కార్యాలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి శివప్రసాద్, ఆర్డబ్ల్యూఎస్ పంచాయత్ రాజ్ ఎస్ ఇ లు సోమశేఖర్, రమణ రావు, నీటిపారుదల శాఖ ఇంజనీరు కిరణ్ కుమార్, డిఎస్ఓ మోహన్ బాబు, డిపిఓ డాక్టర్ జె అరుణ, డీఈవో పివిజె రామారావు పాల్గొన్నారు.

**ఆక్రమణలకు గురైన కమ్యూనిటిహాల్ స్థలం నిడగొట్టాలి అవురుపూడి గ్రామ ఇందిరమ్మకాలనీ వాసులు**

కాలనీలో ఆక్రమణలకు గురైన కమ్యూనిటి హాల్ స్థలం నిడగొట్టి సర్వే చేయించి హాల్ నిర్మాణానికి సహకారం అందించాలని మొవ్వ మండలం అవురుపూడి గ్రామ ఇందిరమ్మకాలనీ వాసులు అర్జీ సమర్పించారు. గ్రామంలో ఇళస్థలాలు లేని అన్నివర్గాల పేదలను గుర్తించి 2007 సంవత్సరంలో 0.02 సెంట్లు అప్పటి రాష్ట్ర ప్రభుత్వ సహాయంతో గహనిర్మాణాలు చేసుకొని జీవనం కొనసాగిస్తున్నామని అన్నారు. కాలనీలో రాజకీయ పార్టీనాయకుల అధికార అండతో చింతా సుధాకరరావు ట్రాక్టర్ యజమాని కమ్యూనిటీహాల్ స్థలాన్ని ఆక్రమించారని, అతనిపై చర్యలు తీసుకొవాలని విజ్ఞప్తి చేశారు.

**13 నెలల బకాయి వేతనాలు ఇప్పించాలని వినతి**

పామర్రు గ్రామ పంచాయతీ వాటర్ ట్యాంక్ ఆపరేటర్స్‌కు పెండింగ్ లో ఉన్న 13 నెలల బకాయలను వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏపీ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆద్వర్యంలో అర్జీ సమర్పించారు. గ్రామ పంచాయతీ పరిధిలో సుమారు 15 సంవత్సరాలపై బడి పని చేస్తున్నామని,సుమారు ఏడాది పై నుండి పంచాయతీ వారు వేతనాలు చెల్లించడం లేదని అన్నారు. పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఒరిగిన భారీ వృక్షం

- పొంచి ఉన్న ప్రమాదం

**ప్రజాశక్తి-మొవ్వ :** మొవ్వ మండలం చినముత్తేవి నుండి నిడుమోలు వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డులో చినముత్తేవి వాటర్ ట్యాంక్ వద్ద రోడ్డు పక్క ఉన్న ఓ బారీ వృక్షం విద్యుత్ వైర్లపై వేలాడుతుంది. ఈ చెట్టు వల్ల ప్రమాదం పొంచి ఉందని గత సంవత్సరం కాలం నుంచి అధికారులకు ఆర్ అండ్ బి అధికారులకు విద్యు త్ అధికారులకు తెలియ జేసినా నిమ్మకు నీరెత్తినట్లు ఎవరికి వారు వ్యవహరిస్తూ వస్తున్నారు. స్థానిక పంచాయతీ వారు కూడా విద్యుత్ అధికారులకు తెలియజేసినా 25 వేల రూపాయలు ఖర్చు అవుతుందని చెప్పి పట్టించుకోవడంలేదు. సోమవారం కురిసిన భారీ వర్షాలకు గాలివాన్లకు చెట్టు ఒరిగి విద్యుత్ స్తంభాలపై పడి ఉంది. దీనివలన చక్రధర ఎస్సీ కాలనీ వాసులకు విద్యుత్ సరఫరా లేక ఇబ్బందులు పడుతున్నారు. రాత్రిపూట గ్రామపంచాయతీలో వీధిలైట్లకు విద్యుత్ సరఫరా లేక వెలగటం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఒరిగిన చెట్లను తొలగించి విద్యుత్ సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## నూతన ఉపాధ్యాయులకు యుటిఎఫ్ స్వాగతం

**ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం)** : మండలంలోని వివిధ పాఠశాలలలో నియమితులైన ఆరుగురు కొత్త ఉపాధ్యాయులకు గన్నవరం యుటిఎఫ్ శాఖ స్వాగతం పలికి, సేవా పుస్తకాలు, యుటిఎఫ్ సభ్యత్వం అందించింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, దావాజిగూడెం, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల గన్నవరం, వీరపనేనిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గొల్లనపల్లి పాఠశాలల్లో చేరిన ఉపాధ్యాయులకు యుటిఎఫ్ ఆద్వర్యంలో స్వాగత కార్యక్రమం నిర్వహించారు. యుటిఎఫ్ జిల్లా కోశాధికారి ఎం. వరప్రసాద్, సంఘ మండల నాయకులు జ వి రవిబాబు, తాతా శ్రీనివాసరావు, డి కుమార్, ఎన్ సుజశ్రీ, డి బాలసుబ్బమ్మ, సిహెచ్ రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

**పుస్తకాలు అందిస్తున్న యుటిఎఫ్ నాయకులు**

## జిఎస్‌టిపై అవగాహనా ర్యాలీ

**ప్రజాశక్తి-ఉయ్యూరు :** జీఎస్టీ తగ్గింపుతో పేద, మధ్యతరగతి ప్రజలకు మేలు కలుగుతుందని ఏఎంసీ చైర్మన్ కొండా ప్రవీణ్‌కుమార్ అన్నారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అవగాహనలో భాగంగా సోమ వారం ఎంపీడీవో శేషగిరిరావుతో కలసి కడవకొల్లులో బైక్ ర్యాలీ నిర్వహించారు. చాలా వస్తువులపై ఎన్టీఏ ప్రభుత్వం జీఎస్టీ శాతం తగ్గించడం వల్ల ప్రజలకు కలిగే మెలే తెలియచేస్తూ గ్రామపంచాయతీ కార్యాలయం నుండి బైక్ ర్యాలీ నిర్వహించారు. సచివాలయ ఉద్యోగులు, కూటమి నాయకులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మొవ్వ :** సూపర్ జీఎస్టీతో సామాన్యులు రోజు వినియోగించుకొని వస్తువులకు పెద్దపీట వేయడంతో ఆహార పదార్థాలపై పన్ను భారం తగ్గిందని కూచిపూడి గ్రామపంచాయతీ మరియు సచివాలయ సిబ్బంది పేర్కొన్నారు. సోమవారం దీనిపై అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా దుకాణదారుల కు పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ అప్పికట్ల రామ్ ఫణీంద్ర, సచివాలయ సిబ్బంది పి.ఉమామహేశ్వరరావు(వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్) తదితరులు పాల్గొన్నారు.

**ఉయ్యూరులో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం**

# రహదారులు గోతులమయం

- వర్షాలకు చెరువులను తలపిస్తున్న రోడ్లపై వాహనదారుల ఇబ్బందులు

**ప్రజాశక్తి-ఉంగుటూరు :** ఉంగుటూరు మండలంలోని పలు రోడ్లు ప్రమాదాలకు నిలయంగా మారాయి. మండలంలోని ఆముదాలపల్లి-కొయ్యగూరపాడు, తరిగొప్పల-మానికొండ, తుట్టగుంట జిల్లా పరిషత్ రహదారి, పొట్టిపాడు-ఆనందపురం, రహదారులు ప్రమాదకర స్థితిలో ఉండగా, సోమవారం కురిసిన వర్షానికి సమ స్యను మరింత తీవ్రమైన ప్రమాదాన్ని సృష్టి స్తున్నాయి. అంతర్గత గ్రామీణ రహదారులు అభివద్ధికి దూరంగా, నిర్లక్ష్యానికి దగ్గరగా మారిన స్థితిలో ఉన్నాయి. రహదారులు అనేక ప్రదేశాలలో గోతులమయంగా మారి, ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులను ఏర్పరుస్తున్నాయి.

ఉంగుటూరు నుండి పుట్టగుంటకు వెళ్లే రహదారి, గన్నవరం మానికొండ కు వెళ్లే రహదారుల్లో అనేక ప్రదేశాలలో పెద్ద పెద్ద గోతులు ఏర్పడ్డాయి. వాహనాలు ఈ గోతుల్లో చిక్కుకుంటున్నాయి. రోజూ ఈ మార్గాల్లో ప్రయాణించే విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు ప్రమాదాల బారినపడుతున్నారు. రహదారుల్లో ఉన్న గోతులు వర్షపు నీటితో నిండిపోయి ఉండడంతో ఎక్కడ గొయ్యి ఉందో కూడా తెలియని పరిస్థితి వల్ల అనేక మంది ప్రమాదాలకు గురైన సందర్భాలు ఎన్నో ఉన్నాయి.

అలాగే పొట్టిపాడు గ్రామ పంచాయతీ శివారు ప్రాంతం, ఆనందపురం రహదారి కూడా మరమ్మతులకు నోచుకోకుండా ప్రమాదాలకు నిలయంగా ఉండడం వల్ల ప్రయాణం చేయాలి అంటేనే బయపడే పరిస్థితి కొనసాగుతుంది.

ఈ రోడ్లు గత దశాబ్ద కాలంగా ఇలాగే ఉన్నాయి. అధికారం లోకి రాగానే గోతులు లేని రహదారులే లక్ష్యంగా పనిచేస్తుందని కూటమి ప్రభుత్వ నాయకులు హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చి 16 మాసాలు గడుస్తున్నా మండలంలోని అంతర్గత రహదారుల స్థితిలో మార్పు రాలేదు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం అంతర్గత రహదారుల అభివద్ధి పై దష్టి సారించి ప్రయాణికులను ప్రమాదాల నుండి కాపాడాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## లైసెన్స్ లేకుండా విక్రయిస్తున్న టపాసులు స్వాధీనం

**ప్రజాశక్తి-కోడూరు :** కోడూరులో లైసెన్స్ లేకుండా విక్రయిస్తున్న టపాసులు సీజ్ చేసినట్లు కోడూరు ఎస్సై చాణిక్య తెలిపారు. సోమవారం కోడూరులో 3వ వార్డులో టపాసులు విక్రయిస్తున్నారన్న సమాచారంతో రెవిన్యూ అధికారులు, పోలీస్ సిబ్బంది సోదాలు నిర్వహించి రూ.58,500 విలువగల టపాసులు సీజ్ చేసి కేసు నమోదు చేశామన్నారు. బాణసంచా విక్రయాల లైసెన్సు పొందిన దుకాణాల్లోనే ప్రభుత్వ నిబంధలనకు అనుగుణంగా బాణసంచా విక్రయించాలని తెలిపారు. తహసీల్దార్ సౌజన్య కిరణ్మయి, ఆర్ఐ సుభాషిణి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దాడి కేసులో వ్యక్తి అరెస్టు

**ప్రజాశక్తి - గుడివాడ :** దాడి కేసులో వ్యక్తిని అరెస్టు చేసి 14 రోజులు విధించినట్లు ట్రైనీ ఎస్ఐ టి. లోకేశ్వరి తెలిపారు. సోమవారం గుడివాడ తాలూకా పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్ఐ మాట్లాడుతూ తాలూకా పరిధిలోని మల్లాయపాలెం టిడ్కో కాలనీలో ఉన్న వైన్ షాపు వద్ద ఈనెల 12వ తేదీన రాత్రి 7.30 గంటల సమయంలో అదే కాలనీలో నివాసం ఉంటున్న మిండాల మోషేపై తీమోను బీరు సీసాతో తల మీద కొట్టగా తీవ్ర గాయం కాగా బంధువులు గుడివాడ ఏరియా హాస్పిటల్‌లో జాయిన్ చేశారు. ఈ విషయంపై మోషే తల్లి మిండాల గురవమ్మ ఇచ్చిన పిర్యాదుపై ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. అనంతరం ముద్దాయి తిమోతిని సోమవారం అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించారు.

## అక్రమ మద్యం లేకుండా నిరంతరం తనిఖీలు

- జిల్లా ఎక్సైజ్ పర్యవేక్షణాధికారి జి. గంగాధర్‌రావు

**ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ :** జిల్లా పరిధిలోని అన్ని మద్యం దుకాణాలు, లైసెన్స్ బార్లను ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది అనునిత్యం తనిఖీలు నిర్వహిస్తున్నారని జిల్లా ఎక్సైజ్ పర్యవేక్షణ అధికారి జి గంగాధర్‌రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా స్క్వాడ్ తనిఖీలు చేస్తూ ఎక్కడ అక్రమ వైద్యం లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటివరకు 434 బెల్ట్ కేసులు పట్టుకొని 434 మందిని అరెస్టు చేసినట్లు తెలిపారు. ఆ బెల్ట్ షాపుల ద్వారా స్వాధీనం చేసుకున్నామన్నారు. పాత నేరస్తుల పై నిఘా పెట్టి 332 మందిని బైండోవర్ చేస్తున్నామన్నారు. ఎక్సైజ్ అధికారుల విధి నిర్వహణపై ఏ రాజకీయ పార్టీలకు సంకోచం అవసరం లేదని అన్నారు. రాజకీయ పార్టీలు వినతి పత్రాలు ఇచ్చిన, ఇవ్వక పోయినా ఎక్సైజ్ పోలీసులు తమ విధులను సక్రమంగా నిర్వహిస్తారని పేర్కొన్నారు.

## జనసేనలో చేరిక

**ప్రజాశక్తి-పమిడిముక్కల :** కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టిందని మచిలీపట్నం ఎంపీ బాలశౌర్య అన్నారు. సోమవారం పమిడిముక్కల మండలంలోని ముళ్ళపూడి గ్రామంలో గ్రామ సర్పంచ్ పక్కల అంజిబాబు జనసేన పార్టీలో చేరారు. ఆయనకు ఎంపీ బాలసౌరి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా అంజిబాబు మాట్లాడుతూ జనసేన చేసే అభివృద్ధి కార్యక్రమాలకు తాను ఇష్టపడి పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేల్పూరు గ్రామ సర్పంచ్ దిలీప్ కుమార్, పామర్రు నియోజకవర్గ జనసేన నాయకులు తాడిశెట్టి నరేష్, సనక కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# యువజనోత్సవాలను సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్

**ప్రజాశక్తి-విజయవాడ**

యువతలో కళా నైపుణ్యం, జాతీయభావం పెంపొందించడంలో భాగంగా యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 23న జిల్లాస్థాయి యువజనోత్సవాలు జరగనున్నాయని.. వీటిని యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశమందిరంలో కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో కలిసి యువజనోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విజయవాడ కొత్తపేట కేబీఎన్ కళాశాలలో యువజనోత్సవాలు జరగనున్నాయని.. 2025, సెప్టెంబర్ 1 నాటికి 15-

పోస్టర్‌ను విడుదల చేస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

29 ఏళ్ల వయసు కలిగిన, జిల్లాస్థానికత ఉన్న యువత పోటీల్లో పాల్గొనవచ్చన్నారు. వికసిత్ భారత్ జిల్లా స్థాయి - కల్చరల్ అండ్ ఇన్నొవేషన్ ట్రాక్ విభాగంలో ఫోక్ డ్యాన్స్, స్టోరీ రైటింగ్, పెయింటింగ్, పొయెట్రీ, డిక్లమేషన్, ఇన్నొవేషన్ అంశాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన సంక్షేమాధికారి యు.శ్రీనివాసరావు తెలిపారు. ఔత్సాహికులు ఈ నెల 22లోపు పేర్లు నమోదు చేసుకోవాలని లేదా వేదిక వద్ద 23వ తేదీ ఉదయం పేర్లను నమోదు చేసుకోవచ్చన్నారు. జిల్లాస్థాయి విజేతలు రాష్ట్రస్థాయికి, రాష్ట్రస్థాయి విజేతలు, జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధిస్తారన్నారు. పూర్తి వివరాలకు 9949522694, 9032115987 నంబర్లలో కార్యాలయ పనివేళల్లో సంప్రదించవచ్చని తెలిపారు.

## నూతన కమిటీకి అభినందన

**ప్రజాశక్తి-విజయవాడ సిటీ:** వియంసి సమీపంలోని శ్రీ ప్రత్యేక శనైశ్చర స్వామి దేవస్థానం కమిటీకి ఎంపికైన సభ్యుల అభినందన కార్యక్రమం సోమవారం దేవస్థానం ప్రాంగణంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ చైర్మన్ కే.నాగుల్ మీరా, టిఎన్‌టియుసి పశ్చిమ నియోజకవర్గం గౌరవాధ్యక్షులు కాండ్రేగుల రవీంద్ర తదితరులు పాల్గొని కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ చైర్మన్ గణపా రామారావు (రాము), సభ్యులు నవిరి మహేష్, తాజ్ నోత్ శ్రీనివాస నాయక్, యర్రంశెట్టి పద్మకుమారి, నందిపాటి నరసింహారావు, కాండ్రకోట కనకవల్లి నాయుడు, చెవుల శ్రీనివాస్ బాబు, చిన్న ముత్తేవి వెంకట సత్య అరుణ, గుండు గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

## ఎంఇఒకు యుటిఎఫ్ వినతి

**ప్రజాశక్తి-గంపలగూడెం:** యుటిఎఫ్ నాయకులు మండల విద్యాశాఖ

అధికారి శ్యాంసుందర్‌కు వినతిపత్రం సమర్పించారు. సర్వీస్ పుస్తకాన్ని అప్డేట్ చేయాలని, ఈఎల్ఎస్ నమోదు చేసి మండల పరిషత్ కార్యాలయంలో ప్రదర్శించాలని, నూతనంగా విధుల్లో చేరిన ఉపాధ్యాయుల సర్వీస్ రిజిస్టర్లు ఓపెన్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పోతురాజు ఏడుకొండలు, ప్రధాన కార్యదర్శి జి.కోటేశ్వరరావు, రాధాకృష్ణ, మురళీ పాల్గొన్నారు.

## వీధి కుక్కలను నియంత్రించాలని వినతి

**ప్రజాశక్తి-విస్సన్నపేట:** తాతకుంట్ల గ్రామంలో వీధి కుక్కల నుండి ప్రజలను కాపాడాలని సోమవారం స్థానిక తాతకుంట్ల గ్రామ

సచివాలయంలో సిపిఎం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి విస్సంపల్లి నాగరాజు మాట్లాడుతూ తాతకుంట్ల గ్రామంలో ఉన్న కుక్కలను వెంటనే నియంత్రించాలన్నారు. ఈ మధ్య కాలంలో తాతకుంట్ల దళితవాడ, గౌరవంపాలెం, తాతకుంట్ల గ్రామంలో కుక్కలు దాడి చేశాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గద్దల రామకృష్ణ, రాము, లాలయ్య, వెంకయ్య, కోలేటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిజెఐపై దాడికి నిరసన

**ప్రజాశక్తి-నందిగామ:** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయిపై జరిగిన దాడి యత్నాన్ని నిరసిస్తూ సోమవారం నందిగామ గాంధీ సెంటర్లో న్యాయ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. సమతా క్లబ్ జిల్లా గవర్నర్ కుమార్ అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చులకూర పుష్పరాజు, పెద్ద మసీదు ముతావలి షేక్ ఖాజా మాట్లాడుతూ జస్టిస్ గవాయిపై జరిగిన దాడి దేశ రాజ్యాంగంపై జరిగిన దాడిగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో జాషువా ఫౌండేషన్ నాయకులు కోట రవీంద్రనాథ్, సిపిఐ నాయకులు చుండూరు సుబ్బారావు, లాయర్ కోట దేవదాసు, సిపిఎం నాయకులు సయ్యద్ కాశిమ్, నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వేల్పుల విద్యా సాగర్, కార్యదర్శి అద్దంకి మణిబాబు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ రమేష్‌బాబుకు అవార్డు

**ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ**

అస్టర్ రమేష్ హాస్పిటల్స్‌లో చీఫ్ కార్డియాలజిస్టుగా సేవలందిస్తున్న డాక్టర్ పోతినేని రమేష్‌బాబు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ ఇన్ రీజినల్ కార్డియాలజీ అండ్ హెల్త్‌కేర్ లీడర్‌షిప్ అవార్డు అందుకున్నారు. ఈ ప్రతిష్టాత్మక అవార్డును వాయిస్ ఆఫ్ హెల్త్‌కేర్ (విఒహెచ్) సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన బీట్ 2025 నేషనల్ కార్డియోవాస్క్యులర్ సమ్మిట్ అండ్ అవార్డ్సులో ప్రదానం చేశారు. ఈ సదస్సులో లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ ఇన్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ, ఇనోవేషన్ రంగంలో ఫోర్టిస్ ఎస్కార్ట్ హార్ట్ ఇన్స్టిట్యూట్ చైర్మన్ ప్రముఖ హృద్రోగ నిపుణులు డాక్టర్ అశోక్ సేత్‌కు అందచేశారు. డా.రమేష్ బాబు నాయకత్వంలో ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ కార్డియాలజీ రంగంలో ఆంధ్రప్రదేశ్‌లో అగ్రగామి సంస్థగా ఎదిగింది. ఈ ఆసుపత్రి ఆధునిక గుండె చికిత్సలు, నివారణా కార్యక్రమాలు, అవగాహనా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తోంది. డాక్టర్ రమేష్‌బాబుకు ప్రతిష్టాత్మకమైన అవార్డ్ రావడం పట్ల పలువురు అభినందించారు.

## 17న సిద్ధార్థ అకాడమీ యువ సృజనోత్సవ్

**ప్రజాశక్తి-ఎడ్యుకేషన్:** సిద్ధార్థ అకాడమీ ఆఫ్ జనరల్ అండ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ స్వర్ణోత్సవ సంవత్సర కార్యక్రమంగా అంతరాష్ట్ర విద్యార్థులతో నవోన్మేషికోత్సవ్ పేరుతో అతిపెద్ద యువ సృజనోత్సవ్ ఈ నెల 17న నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్, డైరెక్టర్ వేమూరి బాబూరావు, డీన్ ఆచార్య రాజేశ్ సి.జంపాల, కల్చరల్ కమిటీ ఉపాధ్యక్షులు డా. బి.జయప్రకాష్, ఎం.శివరంజని తెలిపారు. విజయవాడ పిబి సిద్ధార్థ కళాశాలలో సోమవారం గోడపత్రికను ఆవిష్కరించారు. కర్ణాటక గాత్రం సోలో, శాస్త్రీయ వాద్యం, బృందగానం, జానపద గేయాలాపన, ఫోక్ గ్రూప్ డాన్స్, శాస్త్రీయనృత్యం, స్కిట్, మైమ్, మిమిక్రీ అంశాల్లో ఈ సాంస్కృతిక మేళా నిర్వహిస్తున్నామని, విజేతలకు పెద్ద మొత్తంలో నగదు బహుమతులు అందజేస్తామన్నారు.

## యోగా పోటీలకు కెబిఎన్ విద్యార్థులు

**ప్రజాశక్తి-విజయవాడ సిటీ**

కృష్ణా యూనివర్సిటీ అంతర్ కళాశాల యోగ పోటీల్లో తమ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, అఖిల భారత పోటీలకు ఎంపికైనట్లు కెబిఎన్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ టి.శ్రీనివాసు చెప్పారు. సోమవారం కాలేజీలో జరిగిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ 10వ తేదీన విజయవాడ పిబి సిద్ధార్థ కాలేజీలో యూనివర్శిటీ స్థాయి పోటీలు జరిగాయన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ తమ విద్యార్థులు ఎండి. జీబా తహరీమ్, ఎస్.కె.సమీరా, ఎం.రాకేష్, ఇ.నాని కృష్ణ చైతన్య, పి.సత్యప్రసాద్ రాజు, వి.కుమార్‌రాజు అఖిల భారత పోటీలకు ఎంపికయ్యారన్నారు. హిందూ హై స్కూల్స్ పరిపాలనాధికారి డాక్టర్ వి.నారాయణరావు కళాశాల వ్యాయామ విభాగాధిపతి డి. హేమచంద్రరావు, యోగా ట్రైనర్ గౌరీనాథ్‌లను అభినందించారు.

# బెల్ట్ షాపులు, కల్తీ మద్యంపై వైసిపి నిరసన

**ప్రజాశక్తి-కంచికచర్ల:** రాష్ట్రంలో కల్తీ మద్యం దందాను నిర్మూలించి, అక్రమంగా నడుపుతున్న బెల్ట్ షాపులను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ వైసిపి ఆధ్వర్యంలో సోమవారం నిరసన తెలిపారు. కంచికచర్లలో ఎక్సైజ్ కార్యాలయం వద్ద కొద్దిసేపు ధర్నా చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎక్సైజ్ సిఐ అఫ్రవున్నీసా బేగంకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల పట్టణ వైసిపి అధ్యక్షుడు, ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు, వైసిపి మహిళా విభాగం నాయకురాలు శాఖమూరి కుమారి, కంచికచర్ల,వీరులపాడు, చందర్లపాడు ఎంపిపి లు షేక్ మలక్ బషీర్, కోటేరు శ్రీలక్ష్మి, గుడేటి నాగమల్లేశ్వరి, కంచికచర్ల జెడ్పీటీసీ వేల్పుల ప్రశాంతి, ఐతవరం సర్పంచ్ నాయుడు ఉదయలక్ష్మి,, మండల పార్టీ అధ్యక్షుడు బండి మల్లిఖార్జునరావు పాల్గొన్నారు. అనంతరం స్థానిక నెహ్రూ సెంటర్ వరకు ర్యాలీగా వస్తున్న వైసిపి నాయకులు, కార్యకర్తలను స్థానిక భావనా థియేటర్ వద్ద పోలీసులు అడ్డుకున్నారు. నందిగామ రూరల్ సిఐ చవాన్ ఆధ్వర్యంలో కంచికచర్ల, వీరులపాడు, చందర్లపాడు

కంచికచర్లలో...

ఎస్ఐలు కోటి విశ్వనాథ్, అనీల్, ఇతర సిబ్బంది మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్‌రావును బలవంతంగా పోలీస్ వాహనంలోకి ఎక్కించారు. ఈ క్రమంలో పోలీసులు, వైసిపి శ్రేణులకు మధ్య తోపులాటలు, వాగ్వివాదం జరిగి ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. జగన్మోహన్‌రావును పోలీసుస్టేషన్‌కు తరలించకుండా వైసిపి కార్యకర్తలు అడ్డుకోవడంతో కీసర టోల్‌గేట్ వద్ద ఆయన్ను వదలిపెట్టారు. **మైలవరం:** నకిలీ మద్యం నిందితులను వెంటనే అరెస్టు చేయాలని మాజీ మంత్రి, వైసిపి మైలవరం నియోజకవర్గ సమన్వయకర్త జోగి రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ఎక్సైజ్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టి వినతిపత్రాన్ని ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్‌కు అందజేశారు. కల్తీ మద్యం కుంభకోణంలో ప్రభుత్వ పెద్దలు ఉన్నారని తక్షణమే వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి అప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, సర్నాల తిరుపతిరావు, పామర్తి శ్రీనివాసరావు, అప్పిడి సత్యనారాయణ రెడ్డి, గర్నెపూడి వెంకటరావు పాల్గొన్నారు. **విజయవాడ సిటీ:** భవానీపురం హౌసింగ్ బోర్డు కాలనీలోని ఎక్సైజ్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఎక్సైజ్ అధికారులకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఎండీ రుహుల్లా, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ అసిఫ్ తదితరులు పాల్గొన్నారు. తూర్పు నియోజకవర్గంలో ఎన్‌టిఆర్ జిల్లా వైసిపి అధ్యక్షులు దేవినేని అవినాష్, సెంట్రల్ నియోజకవర్గంలో మాజీ ఎంఎల్ఎ మల్లాది

విజయవాడ తూర్పులో...

విష్ణు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** పట్టణంలోని తొర్రగుంటపాలెంలోని ఎక్సైజ్ కార్యాలయం వద్ద జగ్గయ్యపేట నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ముందుగా వైసిపి కార్యాలయం నుండి ఎక్సైజ్ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. **తిరువూరు :** వైసిపి మహిళా విభాగం ఆధ్వర్యంలో తిరువూరులో భారీ ర్యాలీ నిర్వహించారు. వైసిపి తిరువూరు నియోజకవర్గ కార్యాలయం నుండి ఎక్సైజ్ ఆఫీసు వరకు ర్యాలీ నిర్వహించి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి మహిళా విభాగం నేతలు పురిటిపాటి సుధారాణి, కాలసాని విజయలక్ష్మి, నాగలక్ష్మి, వెలుగోటి విజయలక్ష్మి, ఇనపనూరి చిన్నారి తదితరులు పాల్గొన్నారు.



జగ్గయ్యపేటలో...

## రక్తదానం

**ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం) :** ఉంగుటూరు మండల మాజీ వైస్ ఎంపీపీ ఆర్నేపల్లి సింహాచలం రక్తదానం చేశారు. పెద్ద ఆవుటపల్లికు చెందిన ఒకరికి రక్తం అవసరమవ్వడంతో చిన్న ఆవుట్టుపల్లి లోని సిద్ధార్థ మెడికల్ కాలేజీలో సోమవారం 62వ రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా, సామాజిక వేత్త మరియు హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ సింహాచలాన్ని అభినందించారు. యువత రక్తదానంపై ఉన్న అపోహలను తొలగించుకుని, ఆపద సమయాల్లో ముందుకు వచ్చి రక్తదానం చేయాలన్నారు.

ఉద్యోగాలు సాధించిన వారిని సత్కరిస్తున్న దృశ్యం

## సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకం : మండలి

**ప్రజాశక్తి-చల్లపల్లి :** సమాజంలో ఉపాధ్యాయుని పాత్ర ఎంతో ముఖ్యమని అవనిగడ్డ నియోజకవర్గం యువనేత మండల వెంకట్రావు అన్నారు. స్థానిక జనసేన కార్యాలయంలో డీఎస్సీలో ఉద్యోగాలు సాధించిన ఉపాధ్యాయులు, కానిస్టేబుల్స్ గా ఎంపికైన అభ్యర్థులను ఆదివార రాత్రి ఘనంగా సన్మానించారు ముఖ్య అతిథిగా పాల్గొన్న వెంకట్రావు మాట్లాడుతూ చల్లపల్లి మండలంలో 23 మంది ఉపాధ్యాయులుగా, ఆరుగురు కానిస్టేబుల్‌గా ఎంపిక కావడం అభినందనీయమన్నారు. విశ్రాంత ఉపాధ్యాయుడు జీ.వి తాతారావు అధ్యక్షతన జరిగిన సభలో చల్లపల్లి ఎస్సై ఎస్ విఎస్ సుబ్రహ్మణ్యం, వైస్ ఎంపీపీ పిట్టి వెంకటేశ్వ రమ్మ, సొసైటీ చైర్మన్ బొందలపాటి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ మద్యం అరికట్టాలని వైసిపి నిరసనలు

మొవ్వలో వినతిపత్రం అందిస్తున్న కైలే అనిల్‌కుమార్

**ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ :** వైఎస్ఆర్సిపి పార్టీ పిలుపు మేరకు సోమవారం మచిలీపట్నం బలరాముని పేట ఎక్సైజ్ కార్యాలయం ముందు వైఎస్ఆర్సిపి నాయకులు నకిలీ మద్యంపై నిరసన కార్యక్రమం చేపట్టారు. మాజీ మంత్రి, వైఎస్ఆర్సిపి పార్టీ జిల్లా అధ్యక్షులు పేర్ని వెంకట్రామయ్య ఎలియాస్ నాని ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు, మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ సిలార్ దాదా, ప్రస్తుత మచిలీపట్నం మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మ, కార్పొరేటర్లు, మహిళా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. జగన్ ఫోటో ముద్రించిన ప్లకార్డులు పట్టుకొని కార్యకర్తలు నిరసనలో పాల్గొన్నారు. చంద్రబాబు ప్రభుత్వంలో నకిలీ మద్యంతో ప్రజల ప్రాణాలు తీస్తున్నారని, ఎన్ బ్రాండ్ మద్యంతో పేదలు బలవుతున్నారని నినాదాలు చేశారు. **ప్రజాశక్తి-మొవ్వ :** కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలు పోతున్నాయని దానిని అరికట్టాలని పామర్రు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కైలేఅనిల్ కుమార్ అన్నారు. సోమవారం వైసిపి శ్రేణులు మొవ్వలో నిరసన ప్రదర్శన నిర్వహించి ఎక్సైజ్ సిఐ కి వినతి పత్రం అందించారు. అనంతరం కైలే మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత ఒకే ఏడాదిలో గంజాయి డ్రగ్స్ అక్రమ వైద్యం కేసులు 21 శాతం పెరిగాయని, ఇది సాక్షాత్తు ప్రభుత్వం నిర్వహించిన అధికారుల లెక్కల ప్రకారం వెలుగు చూసినట్లు పేర్కొన్నారు. కల్తీ మద్యం వల్ల రోడ్డు ప్రమాదాలు రోజురోజుకి పెరుగుతున్నాయని, దీనితో ఎన్నో కుటుంబాలు వీధిని పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ అధ్యక్షుడు రాజుల పాటు రాఘవరావు, జడ్పిటిసిలు రాజులపాటి పార్వతి (మొవ్వ), జొన్నల రామ్మోహన రెడ్డి (తోట్లవల్లూరు), పెదపారుపూడిమాజీ జెడ్పిటిసి మూల్పూరి హారిక, నాయకులు మంద శ్రీనివాసరెడ్డి, కొండవీటి అమరబాలేశ్వరరావు, పెనుమూడి రమేష్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** రాష్ట్రంలో నకిలీ మద్యం అరికట్టి ప్రజల ప్రాణాలు కాపాడాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా సోమవారం అవనిగడ్డ ఎక్సైజ్ కార్యాలయం ఎదుట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నిరసన తెలిపారు. ఆ పార్టీ అవనిగడ్డ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వయకర్త, రైతు విభాగం రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సింహాద్రి రమేష్ బాబు ఆదేశాల మేరకు పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా వెళ్లి అవనిగడ్డ ఎక్సైజ్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఎక్సైజ్ సీఐ గిరిజ కువినతి పత్రం అందజేశారు. జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, పార్టీ జిల్లా పంచాయతీ రాజ్ అధ్యక్షులు సింహాద్రి వెంకటేశ్వరరావు, అవనిగడ్డ, మోపిదేవి మండల పార్టీ అధ్యక్షులు రేపల్లె శ్రీనివాసరావు, గరికపాటి వెంకటేశ్వంరావు, వైఎస్ఆర్సిపి ప్రచార విభా గం రాష్ట్ర కార్యదర్శి గాజుల జయగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

అవనిగడ్డలో...

## గ్రామీణ ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు : ఎన్ఆర్ఐ



**ప్రజాశక్తి-చల్లపల్లి :** పుట్టి పెరిగిన ప్రాంతంలో సేవ చేయాలనే లక్ష్యంతో చల్లపల్లిలో థాట్ వేవ్ సాఫ్ట్ వేర్ అండ్ సొల్యూషన్ కంపెనీని ప్రారంభించి గ్రామీణ ప్రాంతాల్లోని అనేక మందికి జీవనోపాధి అవకాశాలు కల్పిస్తున్న తాము ఇకనుంచి సేవా కార్యక్రమాలు సైతం ఈ ప్రాంతంలో నిర్వహించ నున్నట్లు స్టాప్ ది రూమ్ ఫౌండర్, ఎన్నారై హన్సిక తూము తెలిపారు. స్థానిక థాట్ వేర్ కంపెనీలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడారు. మారుమూల గ్రామీణ ప్రాంతాలలోని బాలికల ఆరోగ్యం గౌరవం సమాన అవకాశాలను కల్పించాలని లక్ష్యంతో ఇప్పటివరకు అమెరికాలో మాత్రమే నిర్వహిస్తున్న స్టాగ్ ది రూమ్ సేవలను దివి సీమ ప్రాంతంలో కూడా ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో భాగంగా తొలివిడతగా అవనిగడ్డ నియోజకవర్గ పరిధిలోని ఇంటర్ డిగ్రీ చదివే 2500 మంది విద్యార్థులకు సుమారు పది లక్షలు విలువచేసే అత్యాధునికమైన ఆర్గానిక్ మెన్ స్థురల్ ప్యాడ్స్ ను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు ప్రకటించారు. మెన్స్ట్రూరాల్స్ గురించి బాలికల్లో ఉన్న అపోహలను తొలగించేందుకు అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో థాట్ వేవ్ సాఫ్ట్ వేర్ అండ్ సొల్యూషన్స్ ఐఎన్ సి సీఈవో రమేష్ బాబు తూము, డైరెక్టర్ కుంభా విజయలక్ష్మి, డైరెక్టర్ అండ్ ఆపరేటర్ హెడ్ ముమ్మారెడ్డి హరీష్ పాల్గొన్నారు

## సాంబశివరావుకు సత్కారం

సాంబశివరావును సత్కరి స్తున్న దృశ్యం

**ప్రజాశక్తి-ఉయ్యూరు :** బర్లింగ్టన్ స్టేట్ విశ్వ విద్యాలయం నుండి వ్యాపార, సామాజిక సేవా కార్యక్రమాలకు సం బధించి డాక్టరేట్ అందుకున్న సుధీర్ టింబర్ డిపో అధినేత, వాకర్స్ అసోసియేషన్ జిల్లా మాజీ గవర్నర్ నూకల వెంకట సాంబశివరావును ఏజీఅండ్ఎస్ కళాశాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సత్కరించారు. మూడు దశాబ్దాలుగా వాణిజ్య, వ్యాపార, సామాజిక సేవాకార్యక్రమాల్లో నిర్విరామంగా పాల్గొంటున్న సాంబశివరావు సేవలకు గుర్తింపుగా బర్లింగ్టన్ స్టేట్ విశ్వవిద్యాలయం ఢిల్లీలో ఏర్పాటుచేసిన ఇండియా ఇంటర్నేషనల్ డాక్టరేట్ ప్రధానోత్సవ కార్యక్రమంలో గౌరవ డాక్టరేట్తో పాటు అవార్డుతో సత్కరించింది. ఈసందర్భంగా వాకర్స్ అసోసి యేషన్ సాంబశివరావు ను ఆయన నివాసంలో కలసి సత్కరిం చారు. సాంబశివరావు డాక్టరేట్ అందు కోవడం గర్వకారణమని అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు సత్తార్, పూర్ణ, బాపిరాజు కొనియాడారు. తులసీరామ్, వెంకటేశ్వరరావు, ఆంజనేయలు, మస్తాన్, కిషోర్, భాను పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన కౌలు చట్టం తీసుకురావాలి

**ప్రజాశక్తి-మోపిదేవి :** కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మోపిదేవి కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం మోపిదేవి తాసిల్దార్ ఎం. హరినాథ్‌బాబుకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం జిల్లా కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంచకర్లరంగారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతన కౌలుచట్టం తెస్తామని, అలాగే అధికారంలోకి రాగానే భూ యజమాని సంతకంతో పని లేకుండా గ్రామసభల ద్వారా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదని దుయ్యబట్టారు. భూ యజమాను సంతకంతో పనిలేకుండా కౌలు కార్డులు మంజూరు చేయాలని, నూతన చట్టం అమలుపరచాలని డిమాండ్ చేశారు. అలాగే అన్నదాత సుఖీభవ ఇరవై వేల పెట్టుబడి సహాయం అందించాలని, దానిని కౌలు రైతులకు అకౌంట్లో జమ చేయాలని కోరారు. దేవాలయ భూములు కౌలు చేస్తున్న రైతులకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంటల రుణాలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోపిదేవి మండల కౌలు రైతుల సంఘం కార్యదర్శి మరీదు సురేష్ బాబు, కౌలు రైతు సంఘం నాయకులు బెజవాడ నాగేశ్వరరావు, అబ్బూరి నాంచారయ్య, సుబ్రహ్మణ్యం, పి శ్రీనివాసరావు, బెజవాడ రామారావు, ఎల్ ప్రసాద్ పాల్గొన్నారు

# పేదల ఆత్మబంధువు విజయలక్ష్మి

- సిఎస్ఆర్ కింద డోకిపర్రు గ్రామాభివృద్ధికి విశేష కృషి

**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** మండలంలోని డోకిపర్రులో రోడ్లు, మంచినీరు, గ్యాస్ వంట సకల మౌలిక వసతులను కల్పించింది. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) గురించి గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం తొలినాళ్లలోనే ఆ మెయిల్‌కు స్వర్గీయ పురిటిపాటి విజయలక్ష్మి బాసటగా నిలిచారు. ఆమె ఇటీవలే కన్ను మూశారు. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) వారు కార్పోరేట్ సోషల్ రెస్పాన్స్‌బులిటీ(సీఎస్ఆర్) కింద తమ స్వగ్రామం డోకిపర్రును దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తూ వస్తున్నారు. 20ఏళ్ల క్రితం నుంచే మెయిల్ అధినేత పురిటిపాటి కృష్ణారెడ్డి తల్లిదండ్రులు పురిటిపాటి వీరారెడ్డి, విజయలక్ష్మి డోకిపర్రులో పలు సేవా కార్యక్రమాలను పేదలకు చేపట్టి మెయిల్‌కు బాసటగా నిలిచారు. వీరారెడ్డి గ్రామ సర్పంచి కావటంతో గ్రామమంతా ఒకతాటి మీద నడుస్తూ...గ్రామం సమిష్టిగా గ్రామస్తులు అభివద్ధి చేసుకున్నారు. ఆ అభివద్ధిలో విజయలక్ష్మి ముఖ్య పాత్ర వహించారు. ఏ అభివద్ధి కార్యక్రమమైనా గ్రామంలో విజయలక్ష్మి చేతుల మీదుగానే మెయిల్ వారు ప్రారంభించేవారు. ముఖ్యంగా మెయిల్ వారు పేదలకు అందించే సేవల్లో ఆమె ముఖ్య భూమిక పోషించేవారు.

**వివిధ సేవా కార్యక్రమాలు**

- గర్భిణులకు పౌష్టికాహార పంపిణీ.
- వద్ధులకు పింఛన్లు అందజేత.
- జెడ్పీ హైస్కూల్లో రూ.5లక్షలతో రోడ్డు, స్కూల్ రిపేర్లు, కరెంట్, ఫ్యాన్లు ఏర్పాటు.
- మదన గోపాల స్వామివారి ఆలయాన్ని రూ.4లక్షలతో అభివద్ధి.
- శ్మశాన వాటికకు ప్రహరీ గోడ నిర్మాణం.
- అగస్త్య మహాముని 500ఏళ్ల క్రితం ప్రతిష్ఠించిన అగస్త్యేశ్వర స్వామివారి ఆలయాన్ని రూ.4లక్షలతో అభివద్ధి.
- ఉచితంగా వాటర్ ప్లాంట్‌లో మంచినీటిని గ్రామస్తులకు పంపిణీ.
- గ్రామంలో రోడ్లు వేయటం.
- సొంత నిధులతో గ్రామ పంచాయితి భవన నిర్మాణం.

**ఎన్నెన్నో అభివద్ధి పనులు...**

గ్రామంలో ఇంటింటికీ సురక్షిత మంచినీటి ట్యాప్‌లను ఏర్పాటు చేసి గ్రామంలో 6 వేల మంది జనాభాకు రూ.4కోట్ల సొంత నిధులతో మంచినీటి పథకాన్ని నిర్వహిస్తున్నారు. మోడ్రన్ మరుగుదొడ్లను పేద కుటుంబాలకు అందించారు. వివాహాది శుభకార్యక్రమాలకు కల్యాణ మండపాన్ని ఏర్పాటు చేశారు.


మంచినీటి క్యాన్లను అందిస్తున్న విజయలక్ష్మి

ఇంటింటికీ వంటగ్యాస్‌ను ప్రారంబిస్తున్న విజయలక్ష్మి

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను చేపట్టారు. గ్రామంలోని 1,500 గృహాలకు గ్యాస్ ఇచ్చేందుకు 20కిలోమీటర్ల మేరకు పైపులైన్ల నిర్మాణం చేశారు. ఒక్క వంట గ్యాస్ బండకు అయ్యే ఖర్చులో 40 శాతం ఖర్చు వినియోగదారులకు ఆదా అయ్యే విధంగా ఈ గ్యాస్‌ను పంపిణీ చేస్తున్నారు. ఈ విధానం ఉమ్మడి కష్ణాజిల్లాకు కూడా అమలు చేశారు. గ్రామంలో ప్రసిద్ధ పుణ్య క్షేత్రం దశావతారాలతో శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయ

**వంట గ్యాస్ ఖర్చులో 40 శాతం ఆదా...**
**పరసి లక్ష్మీరామ తులసి, గృహిణి(గుడ్లవల్లేరు)**

వంట విషయంలో గ్యాస్ అనేది ఆక్సిజన్ లాంటిది. కానీ దాని ధర నానాటికీ పెరిగిపోతూ వస్తోంది. నిత్యవసరమైన వంట గ్యాస్ ఖర్చులో 40 శాతం ఖర్చు ఆదా చేసే విధంగా ఈ ప్రాజెక్ట్‌ను మెయిల్ సంస్థ వారు ప్రణాళికా బద్ధంగా రూపొందించారు. ఈ విధానంతో గ్యాస్ బండలకు పరుగులు తీసే పరిస్థితికి చెక్ చెప్పారు.

**గ్రామాభివృద్ధిలో సమిష్టి సహకారం...**
**పురిటిపాటి కృష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతులు, మెయిల్, సుధారెడ్డి పౌండేషన్ అధినేతలు**

సీఎస్ఆర్ కింద విజయలక్ష్మి ఆశీస్సులతో అందరి సహకారంతోనే గ్రామాభివృద్ధి సాధిస్తున్నాం. మహిళల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకునే ఇంటింటికీ గ్యాస్, కుళాయిలను అందించాం. గ్రామంలో అందరూ పరిపూర్ణ ఆరోగ్యంతో క్షేమంగా ఉండేందుకు మా తరపున ఎలాంటి సహాయం చేసేందుకైనా సిద్ధంగా ఉన్నాం.

# ఇంటర్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- ఉద్యోగుల సేవా సంఘం తీర్మానం
- నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా శ్రీనివాసులు, సుధాకర్ ఎన్నిక

**ప్రజాశక్తి - ఎడ్యుకేషన్**

ప్రభుత్వ జూనియర్ కళాశాలల బోధనేతర సిబ్బందికి కూడా పరీక్షల నిర్వహణ విధుల బాధ్యతలను అప్పగించాలని, ఆఫీస్ సబార్డినేట్ నుంచి జిల్లా కార్యాలయంలో సూపరింటెండెంట్ పోస్టులను ప్రమోషన్ల ద్వారా సత్వరమే భర్తీ చేయాలని, అన్ని క్యాడర్లకు చెందిన బోధ నేతర సిబ్బంది సీనియారిటీ జాబితాలను అత్యవసర ప్రాతిపదికన క్యాడర్ల వారీగా అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఇంటర్మీడియట్ ఉద్యోగుల సేవా సంఘం సమావేశం తీర్మానించింది. విజయవాడ గాంధీనగర్లోని ఎన్జీజీవో హోంలో సోమవారం సంఘం రాష్ట్ర సమావేశం జరిగింది. రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన 84 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనూ, అలాగే నూతనంగా ఏర్పడిన 13 జిల్లాల్లోని జిల్లా కార్యాలయాల్లో బోధ నేతర సిబ్బంది నియామకాలను అత్యవసర ప్రాతిపదికన చేపట్టి ఆయా క్యాడర్ల పోస్టులను నింపాలని, ఫేషియల్ రికగ్నిషన్ యాప్ ద్వారా ఉదయం 10 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు మాత్రమే బోధనేతర సిబ్బంది విధులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ సమావేశం తీర్మానించింది. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ఎ.శ్రీనివాసులు (తిరుపతి), బి.సి.హెచ్.సుధాకర్ (పెందుర్తి), సహాధ్యక్షులుగా ఐ.రాంబాబు (మొవ్వ), ఉపాధ్యక్షులుగా ఎస్.డి.అబ్దుల్ సమద్ (నెల్లూరు), యు.యోసేపు (జీలుగుమిల్లి), ఈ.వి.రాఘవేంద్ర గౌడ్ (ఆత్మకూరు), (నెల్లిమర్ల), టి.మధుస్వామి (కర్నూలు), కార్య నిర్వాహక కార్యదర్శిగా పి. సురేష్ బాబు (పిఠాపురం), కార్యదర్శిగా ఎన్.మురళీ మోహన్ (సబ్బవరం), కార్యదర్శులుగా ఎస్.మల్లికార్జున రాజు (కడప), ఎం.క్రాంతి కుమార్ (పెడన), పి.సాయి శివకుమార్ (వేట్రుల), మహిళా విభాగం కార్యదర్శులుగా వి.ఎం. ప్రియదర్శిని (నెల్లూరు), ఎం. వెంకటేశ్వరి (చింతలపూడి), ఎం.మనోజ్ఞ (వేలంగి), ప్రచార కార్యదర్శిగా ఎల్. శ్రీహరి బాబు (మైలవరం), కోశాధికారిగా శ్యామ్ బాబు ఎన్నికయ్యారు.

నూతన కమిటీ ఎన్నిక

## 'జిఎస్‌టి 2.0 ప్రయోజనాలను సద్వినియోగించుకోవాలి

**ప్రజాశక్తి-విజయవాడ:** సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ప్రత్యేక ప్రచార కార్యక్రమంలో భాగంగా జిల్లా కార్మిక శాఖ ఆధ్వర్యంలో సోమవారం విజయవాడ అర్బన్ పరిధిలో సాంబమూర్తి రోడ్డు, గాంధీనగర్ ప్రాంతంలో గిగ్ వర్కర్లతో ఏర్పాటు చేసిన బైకు ర్యాలీని విజయవాడ సెంట్రల్ ఎంఎల్ఏ బొండా ఉమామహేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణలతో వ్యాపార వాణిజ్య రంగాలకు కొత్త ఊపు వచ్చిందని.. వినియోగదారులకు పెద్దఎత్తున ప్రయోజనాలు లభిస్తున్నాయని పేర్కొన్నారు. జీఎస్టీ 2.0తో ఇటు వ్యాపారులు, అటు వినియోగదారులకు కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ జోన్-2 సంయుక్త కార్మిక కమిషనర్ ఎ.రాణి, ఉప కార్మిక కమిషనర్ జి.ధనలక్ష్మి, కార్మిక శాఖ అధికారులు టి.రాజేష్, జీవీ సారథి, కె.రాజకుమారి, ఏఎన్ బిందు, కె.అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** పట్టణంలో కార్మిక శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన 'సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్' ర్యాలీ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మున్సిపల్ కమిషనర్ తులసి కృష్ణారావు, ఎంపీడీవో నితిన్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ నసరత్ జాహ తదితరులు పాల్గొన్నారు.

## విఎంసికి 13 ఫిర్యాదులు

**ప్రజాశక్తి-విజయవాడ:** ప్రజాఫిర్యాదుల పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలని నగర కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు.

నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం, మూడు సర్కిల్స్ కార్యాలయాల్లో సోమవారం ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఆయాశాఖల అధికారులతో కలిసి నగర కమిషనర్ నగర ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 13 ఫిర్యాదులు అందగా అందులో పట్టణ ప్రణాళిక సంబంధించినవి 5, ఇంజనీరింగ్ 7, హార్టికల్చర్ 1 మొత్తం కలిపి 13 ఫిర్యాదులను అందుకున్నారు అధికారులు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ డాక్టర్ డి చంద్రశేఖర్, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, చీఫ్ ఇంజనీర్ ఆర్. శ్రీనాథ్ రెడ్డి, పర్యవేక్షణ ఇంజనీర్ పి. సత్యకుమారి, ఇంచార్జ్ పర్యవేక్షణ ఇంజనీర్లు శ్రీనివాస్ రెడ్డి, జాయింట్ డైరెక్టర్ అమృత్ డాక్టర్ లత, డిప్యూటీ డైరెక్టర్ (హార్టికల్చర్) చంద్రశేఖర్, ఎస్టేట్ ఆఫీసర్ ఏ.శ్రీధర్, బయాలజిస్ట్ కామేశ్వరరావు, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి.ఎస్.ఎస్ సోమశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డిసిపికి 72 ఫిర్యాదులు

**ప్రజాశక్తి-విజయవాడ:** డిసిపి ఉదయరాణి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. బాధితుల నుండి వివిధ సమస్యలకు సంబంధించి మొత్తం 72 ఫిర్యాదులను స్వీకరించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఫోన్ ద్వారా సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పలువురికి అభినందన

**ప్రజాశక్తి-విజయవాడ సిటీ:** రెల్లి సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు తుపాకుల రమణమ్మ, 45వ డివిజన్ అధ్యక్షులు పేరం సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని ఆధ్వర్యంలో రాష్ట్ర, జిల్లా స్థాయిలో నామినేటెడ్ పదవులు పొందిన పశ్చిమ నియోజకవర్గ నాయకులు బెవరా సాయి సుధాకర్, సుకాసి కిరణ్ కుమార్, ముదిగొండ శివ, సుకాసి సరిత, మైలపల్లి రాజు, పితాని పద్మలకు అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు నందకుమారి, కుంచం దుర్గారావు, గౌరిశంకర్, పర్వీన్, దయాసాగర్, మనోహర్, అప్పారావు పాల్గొన్నారు.

## లింగాల బ్రిడ్జికి వరద

**ప్రజాశక్తి-వత్సవాయి:** లింగాల బ్రిడ్జి వద్ద వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. వరంగల్ జిల్లా పాకాల చెరువు దగ్గరనుంచి వరద నీరు వస్తుండటంతో వరద ఉధృతి మరింత పెరిగింది. లింగాల కాజ్వేకి ఆనుకుని వరద ప్రవహిస్తోంది. లింగాల మునేరు వద్ద పంపు హౌస్తో చుట్టూ వరద నీరు చేరింది. దిగువ ప్రాంతాల్లో ఉన్న పంట పొలాలు నీటి మునిగాయి. శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయం వద్ద మునేర్లోకి ఎవరు వెళ్లకుండా అధికారులు గేట్లు మూసివేశారు.

## విద్యార్థులకు కెరీర్ గైడెన్స్

**ప్రజాశక్తి-ఎడ్యుకేషన్:** విద్యార్థులు ఉపాధి అవకాశాలు కల్పించే స్థాయికి ఎదగాలని శారద కళాశాల జనరల్ మేనేజర్ జి.వి.రావు అన్నారు. సిబిఎస్ గ్రూప్ ఆఫ్ కంపెనీ ఆధ్వర్యంలో నగరంలోని వి కన్వెన్షన్ హాల్ నందు సోమవారం కెరీర్ గైడెన్స్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన జి.వి.రావు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు మంచి కోర్సు, మంచి కళాశాలను ఎంచుకొని చదవాలని అన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఏర్పాటుచేసుకుని దానికి అనుగుణంగా కృషి చేస్తే మంచి ఫలితాలు సాధిస్తారని అన్నారు. ఉపాధి అవకాశాలు పొందడంతో పాటు పది మందికి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి విద్యార్థులు ఎదగాలని అన్నారు. కెరీర్ బాస్కెట్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ సి ఈ వో భారత్ జైన్ మాట్లాడుతూ విద్యార్థులు కెరీర్ దృష్టిలో ఉంచుకొని వారికి మంచి కోర్సు, మంచి కళాశాలలో అందించాలనే ఉద్దేశంతో ఈ కెరీర్ గైడెన్స్ కార్యక్రమం నిర్వహించినట్టు తెలిపారు. విద్యార్థుల వద్ద నుండి మంచి స్పందన వస్తుందని పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిబిఎస్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ రీజినల్ హెడ్ క్రాంతి కుమార్ రెడ్డి , పలువురు నగర ప్రముఖులు పాల్గొన్నారు.

## స్విమ్మింగ్ పోటీల్లో కాకతీయ హెల్త్ క్లబ్ ప్రతిభ

**ప్రజాశక్తి-నందిగామ**

రాష్ట్రస్థాయి మాస్టర్ స్విమ్మింగ్ పోటీల్లో కాకతీయ హెల్త్ క్లబ్ వారు ప్రతిభ చూపారు. మాస్టర్స్ ఆక్వాటిక్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీన గుంటూరులోని మున్సిపల్ స్విమ్మింగ్ పూల్లో 8వ స్టేట్ ఛాంపియన్షిప్ పోటీల్లో మొత్తం 7మంది స్విమ్మర్స్ పాల్గొన్నారు. ఈ పోటీల్లో విజేతలను కాకతీయ హెల్త్ క్లబ్ చైర్మన్ కాపా రవీంద్రనాథ్, కార్తికేయ, స్విమ్మింగ్ కోచ్ గోపీచంద్ అభినందనలు తెలిపారు.

## తిరుపతమ్మను దర్శించుకున్న నటులు

**ప్రజాశక్తి-వత్సవాయి**

పెనుగంచిప్రోలులోని తిరుపతమ్మను బుల్లితెర నటులు సిద్ధార్థ వర్మ, విష్ణు ప్రియ సోమవారం దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు వారిని శాలువాతో సత్కరించారు.

## 16న వత్సవాయి మండల సమావేశం

**ప్రజాశక్తి-వత్సవాయి**

వత్సవాయి మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 16వ తేదీన సర్వసభ్య సాధారణ సమావేశం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్తు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎన్.రాంబాబు తెలిపారు. ఈ సమావేశానికి వివిధ శాఖల అధికారులు, సొసైటీ చైర్మన్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసి తదితరులు హాజరుకావాలని తెలిపారు.

# డీసిల్టింగ్ పనులను చేపట్టాలి : ధ్యానచంద్ర

**ప్రజాశక్తి-విజయవాడ:** విజయవాడ నగరంలో వర్షపు నీటి నిల్వలు రోడ్లపైన ఉండకుండా విస్తృతంగా డీసిల్టింగ్ పనులను చేపట్టాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం తన పర్యటనలో భాగంగా వన్ టౌన్ నైజాం గేట్ పాత రాజరాజేశ్వరి పేట ప్రాంతాలన్నీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో విస్తృతంగా డీసిల్టింగ్ పనులను చేయాలని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని, పాత రాజరాజేశ్వరి పేట రైల్వే గేట్ వద్దన్న డ్రైన్ ను డ్రోన్ ద్వారా పరిశీలించి త్వరగా నిర్మాణ పనులను మొదలు పెట్టాలని అన్నారు, తీసిన వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని రోడ్లపైన వ్యర్థాలను వంచకూడదని, వర్షం పడితే ఆ వ్యర్థాలే మళ్ళీ కాలువలోకి వెళ్లి మళ్లీ డీసిల్టింగ్ పనులు చేయవలసి వస్తుందని, అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కే. అర్జునరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె. శ్రీనివాస్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, అసిస్టెంట్ ఇంజనీర్ జాస్మిన్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఉపాధ్యాయులకు స్వాగతం

**ప్రజాశక్తి-రెడ్డిగూడెం :** డిఎస్సీ 2025లో భాగంగా రెడ్డిగూడెం మండలానికి 11 మంది ఎస్జీటీలను కేటాయించారు. ఎంఈఓ-1, 2 నరసింహా, పజారి రమేష్ వారికి పాఠశాలలు కేటాయిస్తూ ఉత్తర్వులు అందజేశారు. **విస్సన్నపేట:** మండలానికి నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులకు ఎంపీడీవో చిన్న రాట్నాలు, ఎంఈఓ-1, కె.శంకరరావు, సుధాకర్ చేతుల మీదుగా జాయినింగ్ లెటర్స్ అందజేశారు. నూతన ఉపాధ్యాయులకు విద్యాశాఖ కార్యాలయం వద్ద యుటిఎఫ్ ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్.చంటిబాబు, ఎ.మురళీకృష్ణ పాల్గొన్నారు. **గంపలగూడెం:** నూతన ఉపాధ్యాయులకు డిపిఆర్‌టియు నాయకులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కోటా సుందర్రావు, బూరుగు జమలయ్య పాల్గొన్నారు.

విస్సన్నపేటలో...

# రూ.7.50 కోట్లతో చిన్న నీటిపారుల వనరులు పునరుద్ధరణ : కలెక్టర్

**ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా)**

జిల్లాలో 6 చిన్న నీటిపారుల వనరులను 7.50 కోట్ల రూపాయల వ్యయంతో పునరుద్ధరించుటకు ప్రతిపాదిస్తూ జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధ్యక్షతన జరిగిన జిల్లా స్థాయి అమలు పర్యవేక్షణ కమిటీ సమావేశం తీర్మానించింది. సోమవారం జిల్లా కలెక్టర్ నగరంలోని జిల్లా పరిషత్ సీఈఓ చాంబర్లో జిల్లా కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించి జల వనరుల మరమ్మతులు, పునర్నిర్మాణం, పునరుద్ధరణ (ఆర్ ఆర్ ఆర్) పథకం కింద జిల్లా నుండి ప్రతిపాదనలు రాష్ట్రస్థాయి నోడల్ ఏజెన్సీ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి పంపుటకు ఆమోదం తెలిపారు. జల వనరులను పునరుద్ధరించి సాగుకు అవసరమైన నీటిని అందించడానికి ఆర్ఆర్ఆర్ పేరుతో ప్రయోగాత్మక పథకాన్ని కేంద్ర ప్రభుత్వం చేపట్టింది. జిల్లాలోని నీటి వినియోగ సంఘాల ప్రతినిధులతో సంప్రదించి వారి అవసరాల మేరకు గన్నవరం మండలంలోని వెదురుపావులూరు, పురుషోత్త పట్నం, వీరపనేని గూడెం, చిక్కవరం గ్రామాల్లో చెరువులు, బాపులపాడు మండలంలోని కొయ్యూరు, వీరవల్లి గ్రామాల్లోని చెరువులను పునరుద్ధరించుటకు ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి పంపుటకు సిద్ధం చేశారు. ఈ సమావేశంలో జల వనరుల శాఖ ఎస్ ఈ ఆర్ మోహన్ రావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ బి. సోమశేఖర్, డ్వామా పిడి ఎన్ వి శివప్రసాద్, కేంద్ర జల కమిషన్ డిప్యూటీ డైరెక్టర్ కె శంకర్, సైంటిఫిక్ అధికారి కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

# జల్‌జీవన్ పథకం కింద సురక్షిత తాగునీరు : ఎంపి

**ప్రజాశక్తి -కలక్టరేట్ (కృష్ణా) :** జల్‌జీవన్ పథకం కింద కృష్ణానది నుంచి నేరుగా పైపులైను ఏర్పాటుతో ఉమ్మడి కృష్ణా జిల్లాలో ఇంటింటికి సురక్షితమైన తాగునీటిని అందించేందుకు డిపిఆర్ తయారు చేసి అందించాలని మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ హాలులో మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి అధ్యక్షతన జిల్లా అభివద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం జరిగింది. సమావేశంలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాల వినియోగంపై ప్రభుత్వ శాఖల అధికారులు, బ్యాంకర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఆయా శాఖల జిల్లా అధికారులు కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రత్యేక దష్టి సారించి సక్రమంగా సద్వినియోగం చేసుకునే విధంగా కృషి చేయాలన్నారు. ఆయా పథకాలకు అర్హత కలిగిన లబ్ధిదారులను గుర్తించి వారి అభ్యున్నతికి కషి చేయాలని సూచించారు. జిల్లాలో ఎంతమంది కౌలు రైతులకు సిసిఆర్సి కార్డులు అందించారని ఎంపీ వ్యవసాయ అధికారులను ప్రశ్నించారు. రుణాలు సరిగా మంజూరు చేయడం లేదని తన దష్టికి వచ్చిందని, దీనిలో సమస్య ఏంటని వ్యవసాయ అధికారులను అడగగా, భూయజమాని ఇదివరకే పంట రుణం తీసుకోవడం వల్ల కౌలుకు తీసుకున్న అదే భూమిపై రెండోసారి రుణాన్ని మంజూరు చేయడానికి బ్యాంకులు నిరాకరిస్తున్నాయని తెలిపారు. ఈ సమస్యపై ఎంపీ స్పందిస్తూ పరిష్కారం కోసం తగిన పరిశోధన చేయాలన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, జెడ్పీ సీఈవో కన్నమనాయుడు, డిప్యూటీ సీఈవో డాక్టర్ ఆనంద్ కుమార్, జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ(డీసీఎంఎస్) ఛైర్మన్ బండి రామకృష్ణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపి బాలశౌరి

ఎన్నికైన గ్రంథాలయ సభ్యులు

## వీరంకిలాకు గ్రంథాలయ సభ్యుల ఎన్నిక

**ప్రజాశక్తి-పమిడిముక్కల :** పమిడిముక్కల మండలంలోని వీరంకిలాకు గ్రంథాలయ సంస్థ కార్యవర్గ సభ్యుడిగా ఖాదర్ బాబా ఎన్నికయ్యారని గ్రంథాలయ కార్యదర్శి షరీఫ్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ వీరంకులకు గ్రంథాలయాలకు సభ్యులుగా దుర్గారావు, బంద్రపల్లి యోబు, భవాని, వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావులు ఎన్నికయ్యారు.

## సేంద్రీయ ఎరువులతో ఆరోగ్యం : కలెక్టర్

**ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) :** చెత్తను సేంద్రియ ఎరువుగా మార్చి ఇంటి పరిసరాల్లోనే వివిధ రకాల మొక్కలను పెంచడం ద్వారా మన ఆరోగ్యాన్ని మనం కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం ఉదయపు నడక మిత్రమండలి భవనంలో ఏపీ యోగాసభ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యోగా తరగతుల్లో జిల్లా కలెక్టర్ తన కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం అక్కడే కుండీలలో జిల్లా కలెక్టర్ వారి కుటుంబ సభ్యులు, యోగసభ్యులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వంట ఇంటి వ్యర్థాలను ముఖ్యంగా కూరగాయలు, ఉల్లిపాయలు, పళ్ళ వ్యర్థాల వంటి తడి చెత్తను రంధ్రాలు గల డబ్బాలలో వేసి కొంచెం మట్టి కలిపి, పుల్లటి మజ్జిగ లేదా బెల్లం నీరు చల్లితే నెలరోజుల్లో సేంద్రీయ ఎరువుగా మారుతుందన్నారు. దానిని మన పెరటి తోటలు పెంపకానికి ఉపయోగిం చవచ్చున్నారు. సేంద్రీయ ఎరువులతో పండించిన పంటలను ఆహారంగా స్వీకరిస్తే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యోగా గురువులు మద్దాల చింతయ్య వడ్డే శ్రీనివాస్, యోగ సభ్యులు సమాచార శాఖ డిడి యమ్.వెంకటేశ్వర ప్రసాద్, ఆర్. దుర్గ ప్రసాద్ పాల్గొన్నారు.

## కన్నులపండువగా కళ్యాణం

**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** డోకిపర్రు భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారి కల్యాణాన్ని మెయిల్ అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వెంకట కృష్ణారెడ్డి, సుధారెడ్డి ఆధ్వర్యంలో వైభవోపేతంగా వేద పండితులు వేద మంత్రోచ్ఛరణ నడుమ కనులపండువగా నిర్వహించారు. ఈ కల్యాణంలో అధికసంఖ్యలో పాల్గొన్న భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఆలయ ధర్మకర్తలు బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతులు ఉన్నారు.

## మైత్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వస్త్రదానం

**ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ :** మచిలీపట్నం మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అక్టోబర్ 2న జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా "స్వచ్ఛతాహి సేవ" కార్యక్రమం భాగంగా మీ పాత బట్టలు, మరికొందరికి కొత్త బట్టలు అనే నినాదంతో మచిలీపట్నం పరిసర ప్రాంత ప్రజల సహకారంతో మంచి స్థితిలో ఉన్న పాత దుస్తులను సేకరించారు. సేకరించిన ఆ దుస్తులను ఇటీవల నారాయణపురం యానాదుల కాలనీ, ఉల్లింగిపాలెం పేదల కాలనీ, రైలుపేట వైఎస్ఆర్ కాలనీ ప్రాంతాలలో నివసించే సుమారు 400 మంది పిల్లలు 600 మంది మహిళలు, పురుషులుకు అవసరానికి అనుగుణంగా పంపిణీ చేశారు. ఫౌండేషన్ అధ్యక్షులు వేణు కుమార్, గౌరవాధ్యక్షులు వరప్రసాద్, ఉపాధ్యక్షులు రిలాక్స్ టి. ప్రసాద్, ఫుడ్ కమిటీ ఛైర్మన్ అనిల్, సభ్యులు సుధీంద్ర కుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా జెండాల పండుగ

**ప్రజాశక్తి - గుడివాడ :** ముస్లిం సోదరులకు ఎంతో పవిత్రమైన గార్మి షరీఫ్ (జండాల పండుగ) ను గుడివాడలోని 11 వ వార్డులో షాహై నూర్ జెండా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. టీడీపీ మైనార్టీ నాయకులు సయ్యద్ జబిన్ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనలో మత పెద్దలతో కలిసి టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు. గుడివాడ జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, టీడీపీ నాయకులు జగన్ మోహన్, లింగం ప్రసాద్, పాంద్రాజు సాంబయ్య, వెనిగండ్ల చిన్ని, జనసేన నాయకులువేమూరి త్రినాథ్, పడాల పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## క్యాథ్ ల్యాబ్ ఏర్పాటుకు సన్నాహాలు : ఎంపి

**ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ :** త్వరలో మచిలీపట్నంలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, పింగళి వెంకయ్య వైద్య కళాశాలలో కాథ్‌లాబ్ సౌకర్యం కల్పించినట్లు ఎంపీ బాల సౌరి సోమవారం తెలిపారు. గుండె సంబంధిత ప్రక్రియలు (యాంజి యోగ్రామ్/ యాంజియోప్లాస్టీ) నాడీ సంబంధిత సమస్యలను గుర్తించడానికి కాథ్‌లాబ్ సౌకర్యం ఏర్పాటు చేయడానికి భారత్ ఎలక్ట్రానిక్స్ కంపెనీ ముందుకు వచ్చిందన్నారు. ఇది రోగుల ప్రాణాలను కాపాడటానికి సహాయపడు తుందన్నారు. సుమారు రూ. 6.50 కోట్ల ఖర్చుతో భారత్ ఎలక్ట్రానిక్స్ కంపెని సహకారంతో ఒక సంవత్సర కాలంలో ల్యాబ్ నిర్మాణం పనులు పూర్తీ చేయాలనే సంకల్పంతో ప్రణాళిక సిద్ధం చేసినట్లు చెప్పారు. ప్రస్తుతం మచిలీపట్నం ప్రభుత్వ మెడికల్ కళాశాల, ఆసుపత్రిలో కాథ్‌లాబ్ సౌకర్యం కోసం తగిన స్థలాన్ని సిద్ధం చేయాలని సంబంధించిన అధికారులకు సూచించారు.

## ఉచిత కేన్సర్ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్

**ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) :** మహిళలకు ఉచితంగా ఏర్పాటుచేసిన రొమ్ము క్యాన్సర్ పరీక్షల అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పిలుపునిచ్చారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్ విసీ హాల్ లో ఏర్పాటుచేసిన ఉచిత రొమ్ము క్యాన్సర్ పరీక్షల శిబిరాన్ని, అడ్వాన్సుడ్ మొబైల్ డయాగ్నస్టిక్ యూనిట్ వాహనాన్ని జిల్లా కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉంటే వారి కుటుంబ మంతా ఆరోగ్యంగా ఉండేలా చూసు కుంటారన్నారు. మహిళలు అల్ట్రాసౌండ్, మామోగ్రామ్ వంటి పరీక్షల కోసం వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సి ఉంటుందన్నారు. మహిళల కోసం ప్రత్యేకంగా ఈ పరీక్షలను కలెక్టరేట్లో ఎలాంటి ఖర్చు లేకుండా ఉచితంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ వైద్య పరీక్షలు ప్రతి సోమవారం, గురువారం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు మహిళలకు ఎలాంటి ఖర్చు లేకుండా ఉచితంగా నిర్వహిస్తారన్నారు. ప్రతి మంగళవారం, శుక్రవారం క్షేత్రస్థాయిలో సంచార వాహనం ద్వారా వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. పరీక్షలు చేయించుకున్న వారికి సంబంధించిన వివరాలను ఎవ రికి తెలియకుండా రహస్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఎం నవీన్, డిఆర్ఓ, కె చంద్రశేఖర రావు, కలెక్టరేట్ ఏవో రాధిక, డాక్టర్ బి పద్మావతి, డాక్టర్ ఇంద్రజ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ ఇంధనాల వినియోగం పెంచాలి

**ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ :** ప్రత్యామ్నాయ ఇంధనాల వినియోగం పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతూ, ప్రోత్సాహకాలు అందిస్తోందని కేంద్ర ప్రభుత్వ సలహాదారు పి. సుభాష్ చంద్రబోస్ పేర్కొన్నారు. సోమవారం ఆంధ్ర ప్రదేశ్ సైన్స్ కాంగ్రెస్, కష్ణా విశ్వవిద్యాలయం ఆధ్వర్యములో నిర్వహించిన అవగాహన సదస్సు లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సోలార్ ఎనర్జీ, విండ్ ఎనర్జీ, రాడార్ ఎనర్జీల వినియోగం ద్వారా వాతావరణ కాలుష్యాన్ని నివారిం చడం, తక్కువ ఖర్చు తో విద్యుత్ ఉత్పత్తి సాధించవచ్చన్నారు. ప్రకతి వనరుల నుండి సులభంగా విద్యుత్ ఉత్పత్తి చేయడం ప్రత్యామ్నాయ ఇంధన సంస్థలు ముఖ్య ఉద్దేశమన్నారు.తొలుత రెక్టర్ ఆచార్య ఎంవి బసవేశ్వరరావు మాట్లాడుతూ మచిలీపట్నం లో పుట్టి పెరిగిన పి. సుభాష్ చంద్రబోస్ దేశీయంగా, అంతర్జాతీయంగా చేసిన కషిని, పొందిన సత్కారాలను విశదీకరించారు. ఈ కార్యక్రమం లో పరీక్షల నియంత్రణ అధికారి డా. పి వీరబ్రంహాచారి పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంవి కృష్ణారావుకు నివాళి

**ప్రజాశక్తి-అవనిగడ్డ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి మండలి వెంకటకృష్ణారావు శతజయంతి వేడుకలను పురస్కరించుకొని మోపిదేవి మండలం ఉత్తర చిరువోలు లంక గ్రామానికి చెందిన కూటమి నాయకులు నివాళులర్పించారు. సోమవారం జోరు వర్షం పడుతున్న లెక్కచేయకుండా అవనిగడ్డ రాజీవ్ సెంటర్లోని వెంకట కృష్ణారావు విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించారుజ మోపిదేవి మండల పార్టీ అధ్యక్షులు నడకుదుటి జనార్ధన్‌రావు, ఆ గ్రామ పార్టీ నాయకులు జగదీష్, నడకుదుటి శ్రీనివాసరావు, విశ్వనాథపల్లి కిరణ్ కుమార్, నడకుదుటి రాధాకృష్ణ, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్ పాల్గొన్నారు.

## అచ్యుతరామయ్యకు నివాళి

**ప్రజాశక్తి-చల్లపల్లి :** ఆదర్శ కమ్యూనిస్టు కంఠంనేని అచ్యుత రామయ్యని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గుజ్జుల శంకరయ్య అన్నారు. మోపిదేవికు చెందిన కమ్యూనిస్టు నేత అచ్యుతరామయ్య 14వ వర్ధంతి చల్లపల్లిలోని శ్రీ చంద్రరా జేశ్వరరావు వికాస కేంద్రంలో సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈశ్వరయ్య మాట్లాడుతూ తాను నమ్మిన సిద్ధాంతం కోసం కడ వరకు జీవించిన మహోన్నత కమ్యూనిస్టు నేత అచ్యుతరామయ్య అన్నారు. మహిళా సాధికారిక విద్యతోనే సాధ్యమైనంత బాలికల విద్యాభ్యాసాన్ని ప్రోత్సహించారని, తన కుమార్తెలను ఉన్నత విద్యావంతులను చేయటమే కాకుండా బాలికల విద్యకు సహాయ సహకారాలు అందించారని గుర్తు చేశారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి నార్ల వెంకటేశ్వరరావు, మోపిదేవి ఎంపీపీ రావి దుర్గారాణి మాజీ సర్పంచ్ రావి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారంలో అలసత్వం వద్దు : కలెక్టర్

**ప్రజాశక్తి-విజయవాడ:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు హాజరైన అర్జీదారులకు సంతప్తికర పరిష్కారం లభించేలా కషి చేయాలని అధికారులకు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ సూచించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... పీజీఆర్ఎస్ అర్జీదారులతో సంబంధిత అధికారులు నేరుగా మాట్లాడాలని చెప్పారు. సరైనవిధంగా ఎండార్స్మెంట్లు ఇవ్వాలని, అర్జీదారులతో అధికారుల ప్రవర్తన విషయంలో మంచి ఫీడ్‌బ్యాక్ వచ్చేలా చిత్తశుద్ధి, క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు. మార్గదర్శకాలు పాటించడంలో ప్రవర్తన పరంగా కొందరు అధికారులలో లోపాలు కనిపిస్తున్నాయని వీటిని

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

సరిదిద్దుకోవాలన్నారు. వీటిని సరిదిద్దుకోకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఫిర్యాదుల ఆడిటింగ్ సక్రమంగా పూర్తి చేయాలని, సమస్య పరిష్కార అధికారి (గ్రీవెన్స్ రెడ్రెస్సల్ అథారిటీ) స్వయంగా ఎండార్స్మెంట్ ఇవ్వాలని చెప్పారు. అర్జీదారుల నుంచి వచ్చిన ప్రతి ఫీడ్ బ్యాక్ ను నిశితంగా పరిశీలించి సంబంధిత అధికారికి సూచనలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ అత్యంత ప్రతిష్టాత్మక పీజీఆర్ఎస్ కార్యక్రమానికి గైర్హాజరైన అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. పీజీఆర్ఎస్‌కు మొత్తం 153 అర్జీలు: సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) లో మొత్తం 153 అర్జీలు అందాయి. వీటిలో రెవెన్యూ శాఖ కు సంబంధించి అత్యధికంగా 52 అర్జీలు, విజయవాడ నగరపాలక సంస్థకు 19, పోలీస్ 18, డీఆర్‌డీఏ 10, పంచాయతీరాజ్ శాఖ 9, రవాణాశాఖకు 8, ఆరోగ్యశాఖకు ఏడు అర్జీలు వచ్చాయి.ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎం. లక్ష్మీ నరసింహం, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్‌డిఒ మాధురి

## ధాన్యం కొనుగోలుకు ముందస్తు చర్యలు : ఆర్‌డిఒ

**ప్రజాశక్తి-తిరువూరు:** వరి కోతలు ప్రారంభ దశలో ఉన్నందున ధాన్యం కొనుగోలలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ కె.మాధురి అధికారులను ఆదేశించారు. డివిజన్‌లోని తహశీల్లారు, సొసైటీల కార్యదర్శులు, రైతు సేవా కేంద్రాల సిబ్బంది, రైస్ మిల్లుల యజమానులతో ఆర్‌డిఒ తన కార్యాలయంలో ధాన్యం కొనుగోలుపై సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ధాన్యం కొనుగోలు చేసేటప్పుడు సంబంధిత టెక్నికల్ అసిస్టెంట్ మాయిశ్చరి మెషీన్ ద్వారా ధాన్యం తేమను జాగ్రత్తగా పరిశీలించాలన్నారు. గన్నీ బ్యాగ్స్ సరఫరా చాలా పారదర్శకంగా చేపట్టాలన్నారు. ముందుగా వచ్చిన రైతులకు మాత్రమే గన్నీ బ్యాగులు ఇవ్వాలని, మిల్లుల వద్ద రైతులు ధాన్యాన్ని దింపే సమయంలో, రైతులు ఇబ్బంది పడకుండా అన్ని ఏర్పాట్లు ఇష్టోడియన్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ ఆదేశించారు. రైతులు తమ సొంత వాహనాల ద్వారా ధాన్యాన్ని తరలించే వెసులుబాటును కల్పించాలని చెప్పారు.

## ఆర్ఒ వాటర్ ప్లాంట్‌కు శంకుస్థాపన

**ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** వేదాద్రి గ్రామంలోని శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో చందర్లపాడు మండలం చింతలపాడు గ్రామానికి చెందిన ఉన్నం గిరిధర్ సొంత నిధులతో ఆర్ఓ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చారు. దీనికి సంబంధించి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఇఒ కానూరి సురేష్‌బాబు, దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ వెలగపూడి లక్ష్మణ, ఇందిరాదత్తు తరుపున పాటిబండ్ల రామ్‌ప్రసాద్ పాల్గొన్నారు.

## రైతుబజారును అందుబాటులోకి తేవాలి

**ప్రజాశక్తి-విజయవాడ సిటీ:** వించిపేట ప్రజలకు రైతుబజారునిఅందుబాటులోకి తీసుకురావాలని సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. సిపిఐ ఆధ్వర్యంలో నగర కార్యదర్శివర్గ సభ్యులు తాడి పైడయ్య అధ్యక్షతన సోమవారం 174, 186 సచివాలయాల వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా నివసించే పాతబస్తీ, వించిపేట ప్రాంతంలోని ప్రజలకు అందుబాటులో సరసమైన ధరలకు తాజా కూరగాయలు అందించేందుకు 2017లో రూ.40 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన భవనం గ్రౌండ్ ఫ్లోర్లో మాత్రం రైతు బజారు షాపులకు లబ్దిదారులను ఎంపిక చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహించారన్నారు. దీంతో నేటికీ రైతుబజారు ప్రారంభం కాక ప్రాంగణం నిరుపయోగంగా మారి సాయంత్రం వేళ సాంఘిక కార్యకలాపాలకు నెలవుగా మారిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, మున్సిపల్ కమిషనర్, జిల్లా కలెక్టర్ స్పందించి రైతు బజారు ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోర రామకృష్ణ, మోకా దుర్గారావు, మురుగేషన్ రాము, పగిదికత్తుల రాము, కంచర్ల భార్గవ్, లంకె సాయి తదితరులు పాల్గొన్నారు.

## ట్రంప్ సుంకాల యుద్ధాన్ని వ్యతిరేకించాలి : సత్యబాబు


పుస్తకాన్ని విడుదల చేస్తున్న సత్యబాబు

**ప్రజాశక్తి-విజయవాడ సిటీ :** దేశీయ వ్యవసాయం, చిన్న, మధ్యతరగతి పారిశ్రామిక రంగాన్ని దివాలా తీస్తున్న సామ్రాజ్యవాద ట్రంప్ చర్యలను వ్యతిరేకిస్తూ ఈ నెల 13 నుంచి విజయవాడ పశ్చిమంలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సిపిఎం పశ్చిమ నగర కమిటీ కార్యదర్శి బోయి సత్యబాబు తెలిపారు. ఈ మేరకు సిపిఎం ముద్రించిన 'భారత్‌పై ట్రంప్ సుంకాల యుద్ధం' ప్రచార పుస్తకాన్ని మోటూరి హనుమంతరావు శ్రామిక భవన్లో సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా సత్యబాబు మాట్లాడుతూ ట్రంప్ విధించిన 50 శాతం సుంకాల ప్రభావం దేశ అభివృద్ధికి ఆటంకంగా మారిందని తెలిపారు. దీని ప్రభావం రెండు కోట్ల భారతీయులపై పడుతుందని, తద్వారా కార్మికులకు ఉపాధి అవకాశాలు దెబ్బతింటాయని పేర్కొన్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమల కార్మికులు, రైతులకు ఊరట కల్పించడానికి ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ ప్రకటించాలని ప్రధాని మోడీని డిమాండ్ చేశారు. స్వదేశీ పేరుతో ప్రచార ఆర్భాటం మాని విదేశీ సామ్రాజ్యవాదాన్ని ఎదుర్కొనే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు కే సూరిబాబు, సీనియర్ నాయకులు ఈ.సూర్యనారాయణ పాల్గొన్నారు

## పరీక్షా కేంద్రం ఏర్పాటు పట్ల హర్షం

**ప్రజాశక్తి-ఎడ్యుకేషన్:** ఆలిండియా బార్ కౌన్సిల్ అర్హత పరీక్షా కేంద్రాన్ని విజయవాడలో ఏర్పాటు చేయడం పట్ల ఎపి హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యులు చలసాని అజయ్‌కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి, ఆల్ ఇండియా బార్ కౌన్సిల్‌కు కృతజ్ఞతలు తెలిపారు. విజయవాడలో ఈ కేంద్రం ఏర్పాటు చేయడం వల్ల ఈ అర్హత పరీక్షకు హాజరయ్యే ఎంతోమంది యువ న్యాయవాదులకు చాలా సౌలభ్యంగా ఉంటుందన్నారు. ఈ విషయంలో మొదటిగా చొరవచూపిన న్యాయవాది పునుగంటి ప్రసాదరావును అభినందించారు. ఈ కేంద్రం ఏర్పాటుకు కృషి చేసిన చలసాని అజయ్‌కుమార్‌ను పులుసుగంటి ప్రసాదరావు తన మిత్ర బృందంతో కలిసి సత్కరించారు.

## ఎంఎల్ఎ వసంత పర్యటన

**ప్రజాశక్తి-రెడ్డిగూడెం :** మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు రెడ్డిగూడెం మండలంలో సోమవారం పర్యటించారు. ఇటీవల మృతిచెందిన జానలపాటి స్వరాజ్యంకు, ముప్పిడి పెద్ద నర్సింహారెడ్డికి ఘన నివాళులర్పించారు. ఇటీవల గాయపడిన చేబ్రోలు ప్రసాదును పరామర్శించారు. ఈ కార్యక్రమంలో అక్కల గాంధీ, టిడిపి నాయకులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, బొమ్మిన కోటేశ్వరరావు, రామినేని వెంకటేశ్వరరావు, కాంతారావు తదితరులు పాల్గొన్నారు

## పరీక్షా కేంద్రం పరిశీలన

**ప్రజాశక్తి-వత్సవాయి:** స్వామి పుల్లయ్య మెమోరియల్ బాలికల ఉన్నత పాఠశాలలో రెండో ఫార్మేటివ్ పరీక్షలు జరుగుతున్న తీరును విద్యాశాఖ అధికారి డి.రవీందర్ పరిశీలించారు. విద్యార్థులకు వివిధ సామర్థ్యాలలో మూల్యాంకనం కోసం ప్రత్యేకంగా మూల్యాంకన పుస్తకాలు ప్రతి ఒక్కరికి అందజేయడం జరిగిందని వివరించారు. ఆయనతో పాటు స్థానిక ప్రధానోపాధ్యాయులు నక్కా బాబురావు, ఉపాధ్యాయులు ముక్కా సత్యనారాయణ, వేగినటి రమణ, స్వాతిశిల్ప, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ జొన్నలగడ్డ గోపాల్ పాల్గొన్నారు.

## నేత్రదానం

**ప్రజాశక్తి-గంపలగూడెం:** గంపలగూడెంకు చెందిన నేచినేని లక్ష్మీ (65) సోమవారం మృతిచెందగా ఆమె నేత్రాలను దానం చేసేందుకు కుటుంబ సభ్యులు ముందుకొచ్చారు. లయన్స్ క్లబ్ ప్రతినిధి గోగిరెడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో విజయవాడ ఎల్వీ ప్రసాద్ ఆసుపత్రి వైద్యులు నేత్రాలను సేకరించారు.

## బాదంతో చక్కని ఆరోగ్యం

**ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ:** దీపావళి పండుగ సందర్భంగా బాదంతో చేసిన స్వీట్లు బహుమతిగా ఇవ్వడం వల్ల చక్కటి ఆరోగ్యంతో పాటు ఆనందం ఉంటుందని ప్రముఖ పోషకాహార నిపుణులు కె.కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. సహజంగా ప్రోటీన్, ఫైబర్, గుండెకు ఆరోగ్యకరమైన కొవ్వులతో సమృద్ధిగా ఉండే బాదం, ప్రతి దీపావళి విందులో సజావుగా ఇమిడిపోయే ఒక సంపూర్ణమైన ఎంపిక అన్నారు. రుచి, ఆరోగ్యం రెండింటినీ అందించే ఒక ఆలోచనాత్మకమైన బహుమతిగా ఇవ్వచ్చని తెలిపారు. నట్స్ రాజుగా పిలువబడే బాదంలో ప్రోటీన్, కాల్షియం, జింక్, డైటరీఫైబర్, మెగ్నీషియం, విటమిన్ ఇ వంటి 15 అవసరమైన పోషకాలు ఉన్నాయన్నారు. రక్తంలో చక్కెర నియంత్రణ, కండరాల పునరుద్ధరణ, గుండె ఆరోగ్యం, బరువు నిర్వహణతో సహా అనేక ఆరోగ్య ప్రయోజనాలకు ఇవి విస్తృతంగా గుర్తింపు పొందాయని తెలిపారు.

## ప్రభుత్వ దుర్మార్గాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి : తన్నీరు

**ప్రజాశక్తి-వత్సవాయి:** కూటమి ప్రభుత్వ దుర్మార్గ ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వైసిపి నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు అన్నారు. వత్సవాయి మండల విస్తృత స్థాయి సమావేశం వత్సవాయి గ్రామంలోని వాసవి కళ్యాణ మండపంలో మండల అధ్యక్షులు గుత్తా శంకర్రావు అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ మెడికల్ కళాశాలల ప్రైవేటికరణతో పేదలకు వైద్యం దూరమవుతుందన్నారు. నేడు ఆరోగ్య శ్రీ సేవలు నిలిచిపోయాయని తెలిపారు. విద్య, వైద్యాన్ని కూటమి ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గ పరిశీలకులు ఆళ్ల చల్లారావు, రాష్ట్ర కార్యదర్శి ఇంటూరి రాజగోపాల్ (చిన్న), మెట్టుకోలు నరేష్,

మార్కపూడి గాంధీ, జడ్పిటిసి సభ్యులు ఏసుపోగు శ్రీనివాసరావు-దేవమణి, ఎంపీపీ కొలుసు తిరుపతిరావు-రమాదేవి, వైస్ ఎంపీపీ కొలికపూడి వెంకటేశ్వర్లు, పసుపులేటి సత్య శ్రీనివాసరావు, బత్తుల రామారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.